# విఆర్వో భూ షెటిల్మెంట్ బాగోతం

బ్రహ్మంగారి మఠం, జూన్ 24 ప్రభాతవార్త :

మండలంలోని రేకలకుంట పంచాయతీకి చెందిన విఆర్వో కోలా నరసింహులు మద్యం మత్తులో పబ్లిక్ స్థలంలో మొబైల్‌లో భూ సెటిల్మెంట్లు ప్రస్తావిస్తున్న వీడియోలు, ఫోటోలు వాట్సాప్ గ్రూప్‌లలో హల్‌చల్ చేస్తూ సంబంధిత రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సస్పెన్షన్‌కు దారి తీసినట్లు సమాచారం. దీనిపై విఆర్వో నరసింహులును వివరణ కోరగా సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్న ఫోటోలు, వీడియోలు గత 2 సంవత్సరాల క్రితానికి చెందినవని, రికార్డు పరంగా తన వద్ద చాలా వరకు భూ సమస్యలు తీర్చుకున్నారని, దీనికి పాటు చట్ట వ్యతిరేకంగా తన చేత ఫారెస్ట్ భూములతో పాటు మరి కొన్ని ఆన్‌లైన్ చేయమని తనపైన ఒత్తిడి తేవడం, అందుకు నేను నిరాకరించడంతో తనపైన కక్ష గట్టి పాత వీడియోలు సోషల్ మీడియాలో పెట్టడం జరిగిందన్నారు. మీడియాలో హల్‌చల్ చేస్తున్న వీడియోలు సంబంధిత రెవిన్యూ అధికారుల దృష్టికి వెళ్ళడంతో విఆర్వో నరసింహులును సస్పెండ్ చేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. అలాగే 24 గంటల్లో వివరణ సమర్పించాలని ఆదేశించినట్లు అధికారుల సమాచారం.

వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 25 జూన్ 2023

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం

పీలేరు, జూన్ 24 ప్రభాతవార్త:



మాట్లాడుతున్న సీనియర్ సివిల్‌జడ్జి శ్రీనివాసులు నాయక్

విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసులు నాయక్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండల న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. సదస్సులో న్యాయమూర్తి శ్రీనివా సులునాయక్ మాట్లాడుతూ న్యాయం యొక్క విలువలు ఎలా ఉపయోగించుకోవాలి అన్న విషయాలను సంపూర్తిగా అవగాహన కల్పించుకోవాలని తెలి పారు. ప్రతి ఒక్కరికి చట్టం సమానంగా వర్తిస్తుందని దళితుల నుంచి పేదల వరకు సమన్యాయం అందు తుందన్నారు. విద్యార్థి దశలో న్యాయమూర్తిగా రానించుటకు లక్ష్యం నెరవేర్చుకునేందుకు ప్రణాళికా బద్ధంగా చదవాలని తెలిపారు. మనం సమాజంలో బ్రతకాలంటే కొన్ని హక్కులు ఉంటాయని వాటిని తెలుసుకోవాలన్నారు. సత్వరం న్యాయం పొందేందుకు సుప్రీం కోర్టు ఆదేశాలతో నిర్వహిస్తున్న లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజీమార్గంలో కేసులు పరిష్కరించుకుంటే కోర్టు ఫీజు కూడా తిరిగి కక్షిదారులకు చెల్లిస్తామన్నారు. సమావేశంలో అదనపు జూనియర్ న్యాయమూర్తి గాయత్రి, ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# కనిపించని వన్యమృగ సంరక్షణ చట్టాలు..!

**- తాజాగా నీటి కోసమొచ్చి కుక్కల దాడిలో గాయపడ్డ జింక - - ఇష్టారాజ్యంగా సాగుతున్న వన్యప్రాణుల వేట**

**- నీటి కుంటలు కరవై గ్రామాల్లోకి వస్తున్న వన్యమృగాలు**

**- ప్రకటనలకే పరిమితమవుతున్న అటవీ ప్రాంతంలో నీటి కుంటల ఏర్పాటు హామీ..**

(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)



నందలూరు మండలం కన్యక చెరువు నుండి గాయపడ్డ జింకను వెలికి తీసుకొస్తున్న దృశ్యం, గాయపడ్డ జింక

వన్య ప్రాణుల సంరక్షణ కోసం భారత పార్లమెంటు మొక్కలు, జంతు జాతుల రక్షణ 1972 రూపొందించింది. ముందు భారతదేశంలో కేవలం 5 జాతీయ పార్కులు మాత్రమే ఉన్నాయి. మొక్కలు, జంతు జాతుల రక్షణ చట్టం రూపొం దించిన తరువాత రక్షిత మొక్కలు కొన్నింటిని చట్టం షెడ్యూల్‌లో చేర్చడంతో పాటు కొన్ని జంతు జాతులను వేటాడడం, ఈ జాతులను చంపి తినడం చట్ట విరుద్ధం. ఈ చట్టం అటవీ జంతువులు, పక్షులు, మొక్కలు వివిధ స్థాయిల్లో రక్షణను అందించే 6 షెడ్యూల్స్‌ను కలిగి ఉంది. షెడ్యూల్ 1, 2లలో జంతు జాతులకు, మొక్కలకు పూర్తిస్థాయి రక్షణ ఇచ్చేలా చట్టాన్ని రూపొందించారు. వీటి క్రింద నేరాలకు అత్యధిక జరిమానాలు విధించారు. షెడ్యూల్ 3,4 లలో గుర్తించిన కొన్ని జాతులు కూడా రక్షించబడతాయి. అయితే జరిమానాలు తక్కువగా ఉంటాయి. షెడ్యూల్ 5 క్రింద ఉదాహరణకు కాకులు, గబ్బిలాలు, ఎలుకలు తదితర వాటిని స్వేచ్ఛగా వేటాడవచ్చు. షెడ్యూల్ 6లో పేర్కొన్న మెక్కలను సాగు చేయడం, నాటడం, పూర్తిగా నిషేధించబడింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు ఈ షెడ్యూల్స్‌లో చేసిన చట్టం ప్రకారం నేరాలను సమ్మిళితం చేసే అధికారం కలిగి ఉంటుందని తెలుస్తోంది. వన్య ప్రాణులతో పాటు అడవుల్లోని కొన్ని వృక్షజాతులను సంరక్షించేందుకు చట్టాలున్నా ఈ చట్టాలు అనేక సందర్భాల్లో కనిపించని పరిస్థితులున్నాయి. దేశంలోనే పేరుమోసిన సినిమానటులు సైతం వన్యమృగ మాంసాన్ని భక్షించినందుకు ఈ చట్టాల ద్వారా శిక్షిం చబడిన విషయం తెలిసిందే. అయితే స్థానికంగా అటవీ అధికారులు ఈ చట్టాలను అమలు చేయడంలో చూపుతున్న నిర్లక్ష్యం వేటగాళ్ల పాలిట వరంగా మారుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో ఇష్టారాజ్యంగా వన్యమృగాలను అన్నమయ్య జిల్లాలోని అటవీ ప్రాంతంలో వేటాడుతున్నట్టు ఆరోపణలున్నాయి. వర్షాభావం కూడా వేటగాళ్లను వేటాడేందుకు అనుకూలిస్తున్నట్టు పరిస్థితులు బట్టి అర్థమవుతోంది. తాజాగా అడవి నుంది త్రాగునీటి కోసం బయటకు వచ్చి నందలూరు మండలంలోని కన్యకచెరువులో నీరు త్రాగుతుండగా కుక్కల దాడిలో ఓ జింక గాయపడింది. అదృష్టవశాత్తు కన్యకచెరువు సమీపంలో రైల్లో వెళుతున్న ప్రయాణీకులు ఇది గమనించి అందించిన సమాచారంతో స్థానికంగా ఉండే యువకులు గాయపడిన జింకను కన్యకచెరువు నీటి నుండి బయటకు తీసి అటవీ శాఖాధికారులకు అందించడం జరిగింది. సకాలంలో జింకకు వైద్యం అందడం వల్ల ఈ జింక క్షేమంగా ఉన్నట్లు సమాచారం. వర్షాభావం కారణంగానే అడవుల్లో త్రాగునీరు కరవై జింక కన్యక చెరువు వద్దకు రావడం జరిగింది. ప్రజాప్రతినిధులు గతంలో ఇచ్చిన హామీల మేరకు అటవీ ప్రాంతంలో వర్షాభావాన్ని గుర్తెరిగి వన్యమృగాల కోసం నీటి కుంటలను ఏర్పాటు చేసి ఉంటే వన్యమృగాలు అడవిని వదలి బయటకు వచ్చే పరిస్థితి ఉండదు. అడవుల్లో నీటి కుంటలను ఏర్పాటు చేయడం వల్ల ఒకోమారు క్రూర జంతువులైన చిరుతలు, హైనాలతో పాటు ఏనుగులు లాంటివి కూడా అడవిని వదలి సమీప గ్రామాల్లోకి వచ్చే పరిస్థితులు తప్పుతాయి. ఏనుగులు అటవీ సమీప గ్రామాల్లోకి రావడమే కాకుండా పంట తోటలను ధ్వంసం చేయడం, ఒకోమారు రైతులు ఏనుగుల దాడిలో గాయపడడం కూడా జరుగుతోంది. అంతే కాకుండా అడవిని వదలి వన్యప్రాణులు బయటకు రాకుంటే వేటగాళ్లకు చిక్కే పరిస్థితులు చాలావరకు తప్పుతాయి. కనుక అటవీ ప్రాంతంలో అవసరమైన చోట కంచెలు ఏర్పాటు చేయడం, నీటి కుంటలను ఏర్పాటు చేయడం వల్ల అటవీ సమీప గ్రామాల ప్రజలు ఎదుర్కొనే అనేక సమస్యలు పరిష్కారమవుతాయి. వన్యమృగ సంరక్షణకు చట్టాలున్నా అమలులో లోపిస్తున్న చిత్తశుద్ధి కారణంగా వన్యమృగాలకు రక్షణ కరవవుతున్నట్లు ఆరోపణలున్నాయి. దట్టమైన అడవులు, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఎర్రచందనం వృక్షాలకు, ఔషధమొక్కలకు నిలయంగా ఉన్న అన్నమయ్య జిల్లాలోని అటవీ ప్రాంతంలో వన్యప్రాణులకు కొదవలేదు. ఇక్కడ చిరుతలు, ఏనుగులు, జింకలు, దుప్పిలు, కుందేళ్ళు, కొండగొర్రెలు, కణితలు తదితర వన్యమృగాలున్నాయి. ఈ అటవీ ప్రాంతంలో కొంతమంది నిత్యం వన్యమృగ వేట కొనసాగిస్తున్నట్టు ఆరోపణలున్నాయి. ఇందుకు సంబంధించి గత దశాబ్దకాలంలో అనేక సందర్భాల్లో తగు ఆధారాలు లభించినా వన్యమృగ సంరక్షణకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవడంలో విఫలమవుతుండడం జరుగుతోంది. ఈ జిల్లాలోని పెనగలూరు మండలంలో గతంలో వన్యప్రాణుల కోసం నీటి కుంటల వద్ద కాపుకాచి అలికిడి కావడంతో వేటగాళ్లు పేల్చిన తుపాకి తూటాలు ఇద్దరి దళితులకు తగలడంతో వారిలో ఒకరు మృతి చెందిన సంఘటనలు ఉన్నాయి. అటవీ సమీప గ్రామాల్లో వన్యమృగాల మాంసం కూడా లభిస్తున్నట్టు ఆరోపణలున్నాయి. తమకు అనుకూలురుగా ఉన్న కొంతమందికి వేటగాళ్లు బహిరంగంగా కుందేళ్లను అమ్ముతుండడం జరుగుతోంది. అన్ని రకాల వన్యప్రాణుల సంరక్షణకు కట్టుబడి ఉన్నామని ఒక ప్రక్క ప్రభుత్వం చెపుతున్నా మరో ప్రక్క ఎన్నో చట్టాలున్నా కార్యరూపంలో అమలుకు నోచుకోవడం లేదు. రోజురోజుకు అంతరించిపోతున్న వన్యమృగాలను సంరక్షించుకోకుంటే చివరకు వాటి ఆచూకి కూడా లభించని పరిస్థితులు తప్పవు. వన్యప్రాణులను వేటాడే

వారి ఆటలు కట్టించేందుకు వీలుకాదు. అటవీ సమీప గ్రామాల్లో పంట పొలలను సంరక్షించుకునేందుకు పొలం చుట్టూ విద్యుత్తు వైర్లు నాటడం చేస్తుంటారు. ఈ విద్యుత్తు వైర్లు తగిలి ముఖ్యంగా అడవి పందుల మొదలు వన్యమృగాలు మరణిస్తుండడం జరుగుతోంది. దీనికి తోడు రోజురోజుకు స్మగ్లర్లు కారణంగా అడవులు తగ్గిపోతుండడం కూడా వన్యప్రాణులకు రక్షణ కరవయ్యేలా చేస్తుంది. అటవీ సంరక్షణ చట్టాలు అమలు వల్ల అటు వన్యప్రాణులను కాపాడడంతో పాటు అటవీ సంరక్షణ కూడా సాధ్యపడుతోందని గుర్తించాల్సి ఉంది.

## గ్రామాల్లో రీ సర్వేను సెప్టెంబర్ నాటికి పకడ్బందీగా పూర్తి చేయాలి

**జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం చేయాలి**

రాయచోటి, జూన్ 24 ప్రభాతవార్త :



సెప్టెంబర్ మాసాంతంలోగా రెండవ దశలో జిల్లాలో చేపట్టిన గ్రామాల్లో రీ సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ గిరీష పి.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సిఎస్ కార్యాలయం నుంచి స్పెషల్ సిఎస్, సీసీఎల్ఏ సాయి ప్రసాద్, వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి రెండవ దశ భూహక్కు మరియు రీ సర్వే, ప్రాధాన్యత భవనాలు, జగనన్నకు చెబుదాం అంశాలపై జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కె.ఎస్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి ఆయా అంశాలలో ప్రగతి సాధనకు దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణలు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ రెండవ దశ రీ సర్వే పకడ్బందీగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన దశల వారి ప్రక్రియలను ఆయా కాలపరిమితిలోపు తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. ఇందులో భాగంగా గ్రౌండ్ ట్రుతింగ్, వెక్టొరైజేషన్, విలేజ్ సెక్రటరీ, విఆర్ఓ, తాసిల్దారు, ఆర్డిఓ, జెసి లాగిన్ లలో డేటా ఎంట్రీ పక్కాగా జరగాలన్నారు. ఎప్పటికప్పుడు డేటా ఎంట్రీని ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలన్నారు. ఇప్పటివరకు ఎన్ని గ్రామాల్లో డ్రోన్ సర్వే చేశారు, ఎన్ని పూర్తి చేశారు, ఇంకనూ చేయాల్సిన గ్రామాలు ఎన్ని తదితరాలలో నివేదిక సమర్పించాలన్నారు. గ్రౌండ్ ట్రుతింగ్ లో భాగంగా రెవిన్యూ రికార్డ్ మేరకు ప్రభుత్వ భూములను, ఎంజాయ్ మెంట్ మేరకు పట్టా ల్యాండ్ భూములను పక్కాగా రీ సర్వే చేయాలన్నారు. మొదటి దశ రీసర్వేలో గుర్తించిన లోపాలను సరిదిద్దుకొని రెండవ దశను పటిష్టంగా పూర్తి చేయాలన్నారు. రీసర్వేలో భాగంగా ల్యాండ్ కన్వర్షన్, ఆధార్ సీడింగ్, ఫోటోలు మిస్ మ్యాచ్ అంశాలలో జాగ్రత్త వహించాలన్నారు. రీ సర్వే పూర్తయిన గ్రామాలలో హద్దురాళ్ల నాటే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్మాణంలో ఉన్న గ్రామ సచివాలయాలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్స్, రైతు భరోసా కేంద్రాలలో ప్రణాళిక మేరకు పురోగతి సాధించి ఆగస్టు మాసాంతంలోగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా సిమెంట్ కొరత లేకుండా చూసుకోవాలని, ఉపాధి హామీ ద్వారా మెటీరియల్ పేమెంట్స్ ఎప్పటికప్పుడు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాధాన్యత భవన నిర్మాణాలలో చేపట్టిన పనుల వారీగా, దశల వారీగా సాధించిన ప్రగతిపై నివేదిక సమర్పించాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన ఆర్థికేతర వినతులు సంతృప్తి స్థాయి పెంచేలా నాణ్యతతో సత్వరం పరిష్కరించాలన్నారు. ఆర్థిక అంశంతో ముడిపడిన వాటిని ఆయా కాలపరిమితి గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో నేటి నుండి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారం భమైందని వాలంటీర్లు ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలు, అర్హత ఉండి ఇంకా అందని ప్రభుత్వ పథకాల వివరాలు తెలుసుకొని సచివాలయం వద్ద సంబంధిత అంశంపై టోకెన్ వచ్చేలా ఏర్పాటుచేసి ప్రజలకు పథకాల లబ్ది అందేలా కృషి చేయాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అధికారులందరూ సమన్వయంగా కృషి చేయాల న్నారు. ఈ సమీక్షలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యధేచ్చగా ఇసుక అక్రమ రవాణా

ఖాజీపేట, జూన్ 24

ప్రభాతవార్త



ఇసుక అక్రమ రవాణా అక్రమార్కులకు ప్రధాన ఆదాయ వనరుగా మారింది ఖాజీపేట మండలం ఏటూరు అలాగే కొమ్మలూరు, వల్లూరు మండల సరిహద్దులు బాకరాపురం పుష్పగిరి, నుండి దాదాపు 50 కి పైగా ట్రాక్టర్లతో ఎటువంటి అనుమతులు లేకుండానే ఇసుక తరలిపోతోంది సంబంధిత అధికారులు అక్రమ రవాణాను 'మామూలు' గా వదిలేస్తుండడంతో అక్రమార్కులు లక్షలు వేనకేసుకుంటున్నారు ప్రభుత్వ ఆదేశానుసారం ఇసుక గుత్తే దారులు ఉదయం 6 నుంచి సాయంత్రం 6 తరలించాలని ఆదేశాలు ఉండగా వీరు మాత్రం సాయంత్రం 6 నుంచి తెల్లవారు జామున ఆరు వరకు తరలిస్తుండటం విశేషం. ప్రతి ట్రాక్టర్ నుంచి అక్రమవసులు చేస్తున్నది ఒక ఎత్తయితే ఎవరూ పట్టుకోకుండా నకిలీ పే స్లిప్పులు క్వారీ నిర్వహిస్తున్న వ్యక్తులు ఇవ్వడం గమనార్హం. ఉదయం రాత్రి అని సంబంధం లేకుండా ఇష్టారాజ్యంగా రవాణా చేస్తూ నిబంధనలకు పాతరేస్తున్నారు ఉద్యోగుల సెలవుదినాలు, అర్ధరాత్రి వేకువజామున ఎక్కువగా పెన్నా నది నుండి ఇసుక తరలిస్తున్నారు. పోలీసులు రెవెన్యూ అధికారులు అడపా దడపా తనిఖీలు చేస్తే ఏలాంటి రసీదులు లేకపోవడంతో జరిమానాలు విధించి వదిలేస్తున్నారు ఇసుక అక్రమంగా తరలిపోతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని పల్లె గ్రామాల ప్రజలు వాపోతున్నారు రాజకీయ ఒత్తిడో లేక ముడుపుల మాయనో తెలియదు కానీ అటువైపు చూసే నాధుడే కరువయ్యారు. ఒక్కో ట్రాక్టర్ కు ఐదు వందల రూపాయలు చొప్పున సంబంధిత అధికారులు తీసుకుంటున్నట్టు ఆరోపణలు పెద్ద ఎత్తున వినబడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటే తప్ప ఈ అక్రమ ఇసుక రవాణా ఆగదని గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

## విభజన హామీలను విస్మరించిన బీజేపీ ప్రభుత్వం

**- రాష్ట్రానికి ప్రత్యేక హోదా తేవడంలో జగన్ సర్కార్ విఫలం**

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు**

కడప వైద్యవిభాగం, జూన్ 24, ప్రభాతవార్త:



విభజన హామీలను విస్మరించిన బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా తేవడంలో జగన్ సర్కార్ విఫలమైందని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయ కమిటీ సమావేశాలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు హాజరై అన్నారు. శనివారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏపీకి ప్రత్యేక హోదా 10 సంవత్సరాల పాటు ఇస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీని ఉల్లంఘించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దేశ రథసారధి రాహుల్ గాంధీ నాయకత్వంలో భారతదేశ జూడో యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకున్నదని ఆయన తెలిపారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిందని అదే రీతిలో తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతోందని దీని ప్రభావం ఏపీలో కూడా కచ్చితంగా పడుతుందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు, న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు. జగన్ ప్రభుత్వం విఫలం చెందిందని కేంద్ర బీజేపీ ప్రభుత్వం పట్ల జగన్ మెతక వైఖరి అవలంభిస్తోందని విమర్శించారు. ఏపీకి న్యాయం జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పరిశీలకులు ముయ్యప్పన్, మీడియా ప్రతినిధి తులసిరెడ్డి, మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు గాంధీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రామారావు, ఏపీసీసీ సభ్యులు బండి జకరయ్య, బద్వేలు మాజీ ఎమ్మెల్యే కమలమ్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎస్సీ సత్తార్, మాజీ జిల్లా అధ్యక్షులు నజీర్ అహ్మద్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరాములు, డీసీసీ ప్రధాన కార్యదర్శి కదిరి ప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు విష్ణుప్రీతంరెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి సుమంత్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్, సుశీల్, ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘం నాయకులు మామిళ్ల బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నియోజవర్గాల బాధ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీలో అంతులేని అవినీతి

**మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి**

రాయచోటి, జూన్ 24 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం రాయచోటి పట్టణంలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్‌లో అధికార పార్టీ నేతలు అంతులేని అవినీతికి పాల్పడ్డారని రాయచోటి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ప్రభుత్వం పై ఘాటుగా విమర్శించారు. రాయచోటి పట్టణం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సోషల్ మీడియా ఆత్మీయ సమావేశంలో రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2019 సంవత్సరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు ఊరు బయట నాసిరకంగా చేపట్టి బిల్లులు డ్రా చేసుకున్నారని ఆరోపించారు. రాయచోటి పట్టణ అభివృద్ధికి ఈ నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వం చేసింది ఏమి లేదన్నారు అంతులేని అవినీతి కొనసాగుతుందన్నారు. రాయచోటి చుట్టుపక్కల ఉన్న గుట్టల నుంచి మట్టిని వైసీపీ నాయకులు రాయచోటి పట్టణానికి తరలించి లక్షలాది రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు, గ్రామాల్లోని ప్రజలు ఎవరు అడ్డుకోవడానికి సహకరించలేకపోతున్నారని వైసీపీనాయకులకు రెవెన్యూ యంత్రాంగం పోలీస్ యంత్రాంగం సహకరించడం జరుగుతుందన్నారు. అడ్డుకున్న వారిపై ఈ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించడం భయపెట్టడం చేస్తుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సోషల్ మీడియా సోదరులు ఎక్కడ అవినీతి ప్రజా సమస్యలు ఉంటే వాటిని తమ దృష్టికి తమ పార్టీ దృష్టికి తీసుకురావాలని రమేష్ కుమార్ రెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి గాజుల ఖాదర్‌భాషా, తెలుగు యువత అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి రాంభూపాల్‌రెడ్డి, ఐటిడిపి నాగేంద్ర, మాజీ జెడ్పిటిసి నర్సారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,రైతు సంఘం అధ్యక్షుడు వెంకట శివారెడ్డి, రూరల్ అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి, కొప్పూరి దివ్య కుమార్ రెడ్డి, సోషల్ మీడియా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రభుత్వనికి వారధి వాలంటీర్లు : ఎమ్మెల్యే

ఒంటిమిట్ట, జూన్24, ప్రభాతవార్త:



ప్రజలకు ప్రభుత్వానికి వారదివాలంటీర్లు ఆనిరాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక హరితా కల్యాణ మంటపంలో మండల సచివాలయంలో సేవలు అందుస్తున్న వార్డు వాలంటీర్లుకు సేవా మిత్రా సేవ రత్న, సేవా వజ్రపురస్కారాల మహోత్సవం కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి మట్లాడుతూ జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక పరిపాలనను ఇంటి ము ంగిటకు తెచ్చారన్నారు. ప్రజలందరికీ మంచి చేస్తున్న వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. వాలంటీర్ల వ్యవస్థను కించపరిచిన వ్యక్తి చంద్రబాబునాయు డు అని అన్నారు. అమరావతి పేరుతో విజయవాడ నగర అభివృద్ధిని అడ్డుకున్న వ్యక్తి చంద్రబాబు అన్నారు. జగనన్న ఆశీస్సులు ఎల్లప్పుడు మీ పై వుంటాయన్నారు. వజ్ర, రత్న, మిత్ర ఆవార్డులు వచ్చిన వాలంటీర్లకు శాభాకాంక్షలు తెలి పారు. ఆలాగే జగనన్న నేడు మరో ఆడుగు ముందుకేసి జగనన్న సురక్ష పేరిట మరో గోప్ప కార్య క్రమన్ని నిన్నటి రోజునుంచి మొదలు పేట్టారని కావున మండలంలో ఉన్న ఆర్హులైన ప్రజలకు ఈ యొక్క గోప్ప కార్యక్రమం గురించి వాలంటీర్లు ఇంటింటికి వెళ్ళి వివరించి వారియొక్క సమ స్యలను ఈ యొక్క కార్యక్రమం ద్వారా పరిష్కరించాలని వాలంటీర్ల, సచివాలయ సిబ్బంది, ఆదికారులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గడ్డం జనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర డైరక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, వైకాపా కన్వీనర్ గజ్జల శ్రీనివాసులరెడ్డి, మండల జెఏసి కన్వీనర్ రఘురాంరెడ్డి, ఎంపిటిసిలు నారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, బాషా, సర్పంచ్‌లు ఒబుల్‌రెడ్డి, శివరాం, మండల కోఆప్షన్ మెంబర్ రఫీ, స్వర్ణలత, బాలాజీ, పన్నెల చంద్రా, జానకిరామయ్య, ఈశ్వ రయ్య, గురుమోహన్‌రాజు, సుంకేసుల బాషా తదితరులు పాల్గోన్నారు.




## పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి

**- నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ అన్బురాజన్**




కడప క్రైం, జూన్ 24, ప్రభాతవార్త:

పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. శనివారం నగరంలోని పోలీసు పెన్నార్ కాన్ఫరెన్సు హాలులో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అతి తీవ్రమైన నేరాలలో దర్యాప్తు పూర్తి చేసి నిందితులపై ఛార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకునే ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేస్తూ సైన్‌బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. మహిళలపై నేరాలు, రాబరి, డకాయిట్ కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలన్నారు. మహిళలు, బాలికల అదృశ్యం కేసుల్లో సమగ్ర విచారణ జరిపి అదృశ్యమైన వారి ఆచూకీ త్వరగా తెలుసుకోవాలన్నారు. జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా మార్చేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులతో కలిసి అక్రమ రవాణా నిరోధానికి పకడ్బందీ చర్యలు చేపట్టడంతో పాటు నిఘా పెంచాలన్నారు. మట్కా, గుట్కా, క్రికెట్ బెట్టింగ్, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఎస్‌హెచ్ఆర్‌సీ, ఎన్‌హెచ్ఆర్‌సీ ఫిర్యాదులపై తక్షణం స్పందించాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) తుషార్ దూడి, ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేరణకుమార్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ ప్రవీణ్‌కుమార్, ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణారావు, జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## ప్రజల ముంగిటకే వైద్యం జగన్ లక్ష్యం

**ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి**

IVలో

## రాయచోటిలో స్థల వివాదం

**- రోడ్డుపైనే బాహాబాహీకి దిగిన వైకాపా నేతలు - నలుగురికి గాయాలు**

రాయచోటి, జూన్ 24ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో శనివారం వైకాపాలోని ఇరువర్గాలకు చెందిన నేతల మధ్య వివాదం చెలరేగి తీవ్ర ఘర్షణకు దారి తీసింది. పట్టణంలోని రాయచోటి - మదనపల్లి జాతీయ రహదారిపై ఉన్న ఓ స్థలం పంచాయతీలో మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, వైకాపా నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి వేర్వేరుగా అనుచర వర్గాలతో స్థలంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించడంతో ఇరు వర్గాల మధ్య వివాదం తలెత్తింది. రహదారిపైనే కర్రలు, రాళ్లు పట్టుకొని గొడవకు దిగడంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ ఘర్షణలో పోలు సుబ్బారెడ్డి అనుచరుడు సురేందర్‌రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు వచ్చిరన ఘర్షణ ఆగలేదు. పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి పోలీసులతో రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు. ప్రముఖులును అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడుల్లో ఇరువర్గాలకు చెందిన వ్యక్తులు ఒకరిపై ఒకరు ఘర్షణకు దిగడానికి తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు చేశారు. ఇరువర్గాల వారు వైసిపి పార్టీకి చెందిన వారు కావడంతో పోలీసు యంత్రాంగం ఎలా వ్యవహరిస్తుందో వేచి చూడాల్సి ఉంది. ఈ స్థల వివాదం దాదాపు రెండు సంవత్సరాల నుంచి నడుస్తుంది. ఈ స్థలం రోడ్డుకు విలువైనది కావడం విశేషం.

# మైనర్ బాలికను వంచించిన నిందితుడు కటకటాల పాలు

బి.కొత్తకోట, జూన్ 24, ప్రభాతవార్త:



ఓ మైనర్ బాలికను తన మాయ మాటలతో నమ్మించి గర్భవతిని చేసి మోసం చేసి వంచించిన నిందితుడు కటకటాల పాలైన సంఘటన బి.కొత్తకోట మండలంలో వెలుగు చూసింది. బి.కొత్త కోట మండలం గుమ్మసముద్రం పంచా యతీ బూచిరెడ్డిగారిపల్లె దళితవాడకు చెందిన ఆదినారాయణ(26)కు పెళ్లి జరిగి ఇరువురు సంతానం ఉన్నారు. ఆదినారాయణ తన ఇంటికి పక్కనే ఉన్న మైనర్ బాలిక(15)పై కన్నేశాడు. ఆ బాలిక పది పరీక్షల్లో ఫెయిల్ కావడంతో ఇంటి వద్దనే ఉండేది. ఆదినారాయణ అదును చూసి ఆ మైనర్ బాలికను నువ్వంటే నాకు ఇష్టమని నేను నిన్ను పెళ్లి చేసుకుని బాగా చూసుకుంటానని నమ్మించి మాయ మాటలు చెప్పి బాలికలను లొంగదీసుకున్నాడు. ఆపై బాలికపై పలుమార్లు బలవంతంగా అత్యాచారానికి పాల్పడడంతో బాలిక గర్భం దాల్చింది. ఈ విషయం తెలుసుకున్న బాలిక తల్లి దం డ్రులు ఆదినారాయణను తమ కుమార్తె ను పెళ్లి చేసుకోవాలని నిలదీశారు. ఆదినారాయణ పెళ్లికి నిరాకరించడంతో బాలిక తల్లిదండ్రులు బి.కొత్తకోట పోలీసు లను ఆశ్రయించారు. వారి పిర్యాదు మేరకు పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు దర్యాప్తులో మైనర్ బాలికను ఆదినారాయణ మోసం చేసినట్లు నిర్ధారించారు. ఈ విషయమై ఎస్పై రామ్మోహన్ మదనపల్లి డీఎస్పీ కేశప్ప, సర్కిల్ ఇన్స్పెక్టర్ శివాంజ నేయులు ఆదేశాల మేరకు శనివారం బి.కొత్తకోట మండల కేంద్రంలోని దిగువ బస్టాండులో ఆదినారాయణను అరెస్టు చేశారు.

# విద్యలో పెనుమార్పులకు శ్రీకారం

ఓబులవారిపల్లె, జూన్ 24, ప్రభాతవార్త:



విద్యలో పెనుమార్పులకు శ్రీకారం చుడుతూ తల్లెంవారిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలను అన్ని రంగాల్లో అంచెలం చెలుగా అభివృద్ధి చేసి ఆదర్శ పాఠశాలగా ఆధ్యాత్మికంగానూ, విద్య, వైద్య, వికాసా నికి పునాదులు వేస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభు త్వ సలహాదారుడు రక్కాసి ధనుంజయరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధి లోని గాదెల పంచాయతీలో ఉన్న తల్లెంవారిపల్లె ప్రాథమికోన్నత పాఠశాలను అభివృద్ధి చేసేందుకు శ్రీకారం చుట్టారు. ఇంజినీర్లు, డీఈవో పురుషోత్తం ఆధ్వ ర్యంలో స్కూలు భవనాలకు పునాదులకు సంబంధించి మార్కింగ్‌లు వేసి పాఠ శాల ఆవరణలో నిర్మిస్తున్న భవంతులను విద్యార్థుల తరగతి గదులను పరిశీలిం చారు. విద్యార్థులతో మాటా, మంతి కలిపి పలు ప్రశ్నలు అడిగారు. ఆ ప్రశ్నలకు విద్యార్థులు సరైన సమాధానాలు ఇవ్వడంతో ఆయన ఆనందం వ్యక్తం చేసి విద్యా ర్థులను అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులకు, పాఠశాల నిర్మిస్తున్న ఇంజి నీర్లను అభినందించి వీలైనంత త్వరలో భవన నిర్మాణాలు చేపట్టి త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. విద్యుత్తు సబ్ స్టేషన్,దేవాలయం, ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం, గ్రంథాలయం అటు ఆధ్యాత్మికంగా, ఇటు విద్య పరంగా విద్యుత్తు కాంతులు వెదజల్లుతూ విద్యుత్తు సబ్ స్టేషన్లు అంచెలంచెలుగా తల్లెం వారిపల్లె అభివృద్ధి నేటికి సాగుతోందని ఈ అవకాశాలను గ్రామస్థులు సద్విని యోగం చేసుకొని పనులు చేసే అధికారులకు సహాయ సహకారాలు అందించా లన్నారు. నాకు తల్లెంవారిపల్లె గ్రామం తల్లి లాంటిదని చిన్ననాటి నుంచి ఇక్కడే విద్యాభ్యాసం చేసిన కృతజ్ఞతతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ము న్ముం దు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి గాదెల పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీటూరిజం డైరెక్టర్ సాయి కిశోర్ రెడ్డి, ఎంఈవో పద్మజ, వైసీపీ నాయకులు కె.భాస్కర్‌రెడ్డి, కె.నారా యణరెడ్డి, కె.శంకర్‌రెడ్డి, కొత్తా నరసింహులు, మాజీ ఎంపీపీ రామకృష్ణయ్య, చిన్‌రెడ్డి గురివిరెడ్డి, అరవ సుధీర్‌రెడ్డి, చిన్‌రెడ్డి అశోక్‌కుమార్‌రెడ్డి, ఎండి జయ చంద్రా రెడ్డి, కె.కృష్ణయ్య, ఉపాధ్యాయులు జి.ఆదినారాయణరెడ్డి, నరసింహారెడ్డి, రవి, సుబ్బరాయుడు, పూర్ణిమ, తల్లెం గంగిరెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, అమర్ నాథ్‌రెడ్డి, సచివాలయ అధికారులు, వైసీపీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కెఓఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలకి డిప్లొమా కోర్సులు

కడప జూన్ 24, ప్రభాతవార్త



కందుల ఓబుల్ రెడ్డి మెమోరియల్ ఇంజనీరింగ్ కళాశాలకు ఈ సంవ త్సరం నుండి డిప్లొమా కోర్సులు నడిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అను మతి ఇచ్చింది అని కళాశాల సెక్రెటరీ లిఖిత రెడ్డి తెలిపారు.కంప్యూటర్ ఇంజ నీరింగ్, ఎలక్ట్రానిక్స్, సివిల్, ఎలక్ట్రికల్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మెషీన్ లెర్నింగ్ బ్రాంచులకు అనుమతి లభించింది. పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు డిప్లొమా లో చేరడం ఒక మంచి అవకాశమని, తమ కాలేజ్ 2007 లో స్థాపితం అయిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా గిరిధర్ ను ఇతర విభాగాల హెచ్ ఓ డీ లను ఆమె అభినందించారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

ముద్దనూరు జూన్ 24, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చర్యలను చేపడుతున్నారని దీని దృష్టిలో ఉంచుకొని విద్యార్థినీ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ముద్దనూరు మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వర నాయక్ తెలిపారు. పాఠశాలల అభివృద్ధి తో పాటు, విద్యాభివృద్ధి కోసం అనేక రకాల పథకాలను ప్రవేశపెట్టి విద్యార్థుల అభివృద్ధి కోసం, చర్యలను చేపడు తున్నా రన్నారు. విద్యార్థులు సద్వినియో గించుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని వివరించారు.

# అర్హత కలిగిన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు : ఎంపిడిఓ

పెద్దతిప్ప సముద్రం జూన్ 24, ప్రభాతవార్త



అర్హత కలిగిన లబ్దిదారు లకు ప్రభుత్వం నుంచి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరు వయ్యేలా గృహసారధులు వాలెంటర్లు సచి వాలయాల సిబ్బంది కలిసి పని చేయాలని ఎంపీడీవో గిరిధర్ రెడ్డి తెలిపారు. పెద్ద తిప్ప సముద్రం మండలం లోని అంకిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం పర్య టించి ఆ గ్రామంలో ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు నేరుగా చేరుతున్నా యా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులతో ఎంపీడీవో గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వం రూపొందించిన 11 రకాల సేవలను ప్రజ లందరూ వినియోగిం చుకోవాలని ఆయన కోరారు ప్రధానంగా కుల .నివాస ధ్రువీకరణ పత్రాలు. జననం .మరణం ధ్రువీకరణ పత్రాలు భూ కొనుగోలు అనంతరం ఆన్లైన్ నమోదు ఆన్లైన్ భూ వివరాలు నమోదులో మార్పులు వివాహ ధ్రువీకరణ పత్రం ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్స్ అప్డేట్ కౌలు గుర్తింపు కార్డులు వీటితోపాటు తదితర సేవలను ప్రజలు వినియోగించు కోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో గిరిధర్ రెడ్డి తో పాటు వెలుగు ఏపిఎం సాంబశివ. జేఈ మహేష్ బాబు ప్రజలు పాల్గొన్నారు.

# జగనన్న సురక్షను సద్వినియోగంచేసుకోండి : సర్పంచ్

మదనపల్లె, జూన్ 24 ప్రభాతవార్త :

అర్హులకు పథకాలు అందేందుకు ప్రభుత్వం ఎంతో ఉన్నతాశయంతో ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొత్తవారిపల్లె సర్పంచ్ మహేష్ తెలిపారు. శనివారం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటా వాలంటీర్లు,సచివాలయ ఉద్యోగులు సర్వే నిర్వహించి అర్హులను గుర్తించి వారికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపడుతున్న సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి వెంకటసుబ్బయ్య, ఎంపిటిసి రెడ్డిరాణి, ప్రజలు పాల్గొన్నారు.

# బంగారు భవితకు బాటలు వేసుకోవాలి

– జిల్లా ఎస్పీ అన్బురాజన్

కడప క్రైం, జూన్ 24, ప్రభాతవార్త:



ప్రతిభ ఆధారంగా 45 మంది పది, ఇంటర్ విద్యార్థినీ విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు, ప్రశంసా పత్రాలను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీసు పిల్లలతో ముచ్చటించారు. వారి లక్ష్యా లను అడిగి తెలుసుకున్నారు. పోలీసు అధికారి అవుతామని, టీచర్, సాఫ్ట్‌వేర్, నర్సింగ్, డాక్టర్లం అవుతామని తెలపడంతో పోలీసు శాఖ అండగా ఉంటుందని లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) తుషార్ డూడి, ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేరణకుమార్, స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ ప్రవీణ్‌కుమార్, ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణారావు, జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# కమాండ్ కంట్రోల్ సిబ్బంది సేవలు అభినందనీయం

– జిల్లా ఎస్పీ అన్బురాజన్

కడప క్రైం, జూన్ 24, ప్రభాతవార్త:




జిల్లాలో ఇటీవల కాలంలో వివిధ కేసుల్లో అత్యుత్తమ సేవలందించిన కమాండ్ అండ్ కంట్రోల్ సిబ్బందికి జిల్లా ఎస్పీ అన్బురాజన్ పెన్నార్ పోలీసు కాన్ఫ రెన్స్ హాలులో శనివారం ప్రశంసా పత్రా లు అందించి అభినందించారు. మేన్ముం దు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా పలు కేసులు ఛేధించిన తీరును వివరిం చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) తుషార్ డూడి, ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేరణకుమార్, స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ ప్రవీణ్ కుమార్, ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణారావు, జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష లబ్ధిదారుల సర్వే పరిశీలన

కమలాపురం, జూన్ 24, ప్రభాతవార్త:



జులై 1వ తేదీన జగనన్న సురక్ష కార్యక్రమం కమలాపురం మండలంలోని నల్లింగాయపల్లి గ్రామ సచివాలయం నం దు నిర్వహించబడుతుందని మండల స్పెషల్ ఆఫీసర్ ఏడీఏ నరసింహారెడ్డి అన్నారు. ఇందులో భాగంగా శనివారం ముందస్తుగా నల్లింగాయపల్లెలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం పరిధిలోని ఇంటింటికి వాలంటీర్లు, గృహ సార థులు, సచివాలయం సిబ్బంది కలిసి వెళ్లి ఏవైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని సర్వే నిర్వహిం చాల్సి ఉంటుందన్నారు. జగనన్న సురక్షలో అందజేసే 11 రకాల సర్టిఫికెట్లు గురించి ప్రజలకు తెలిపి వారికి కావాల్సిన సర్టిఫికెట్ల కోసం రిజిస్ట్రేషన్ చేయిం చడం జరుగుతుందన్నారు. వనివారం కార్యక్రమంలో తహసీల్దార్ అలీఖాన్, సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# వక్ఫ్ స్థలంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని వినతి

కడప వైద్యవిభాగం, జూన్ 24, ప్రభాతవార్త:



కడప నగరంలోని పాలెం పాపయ్యవీధి వీరాస్వామి మండివీధికి మధ్యలో వక్ఫ్ భూమిలో మియాభాయి పేరుతో స్మశానం ఉంది. దీన్ని 1891లో గజిట్‌లో అప్పటి మద్రాసు ప్రభుత్వం ధ్రువీకరించిన పత్రాలు కూడా ఉన్నాయి. అయితే ఈ స్థలంలో కొందరు అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు. ఈ విష యాన్ని స్థాని కులు ఆధారాలతో సహా కడప మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఇంత వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఈ విషయంలో తమకు అండగా నిలబడి సహాయం చేయాలని స్థానికులు జాఫర్, నిసార్ తదితరులు కలిసి తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులకు సర్వే చేసి అక్రమ కట్టడాలను తొలగించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని లేఖ ద్వారా డిమాండ్ చేశారు.

# ఆరు మట్టి ట్రాక్టర్లు స్వాధీనం

దువ్వూరు, జూన్ 24, ప్రభాతవార్త:

దువ్వూరుకు సమీపంలోని చెరువులో అనుమతి లేకుండా మట్టిని తరలి స్తున్న ఆరు ట్రాక్టర్లను మైనింగ్ జిల్లా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గత కొన్ని రోజు లుగా దువ్వూరు చెరువులో క్రీస్తురాజపురం రహదారిలో అక్రమంగా చెరువు మట్టి తరలిస్తున్నారని సమాచారం రావడంతో శనివారం మైనింగ్ అధి కారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 6 మట్టి ట్రాక్టర్లు స్వాధీనం చేసుకొని పోలీసు స్టేషన్‌లో అప్పగించినట్లు మైనింగ్ అధికారి కల్యాణి తెలిపారు. ఎవరికైనా చెరువు మట్టి అవసరమైతే మైనర్ ఇరిగేషన్ శాఖ అనుమతి పొంది తీసుకెళ్లాలని అనుమతి లేకుండా మట్టి తరలిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు

# యువగళం పాదయాత్రకు తెలుగు తమ్ముళ్లు సంఘీభావం

వేంపల్లె, జూన్ 24, ప్రభాతవార్త :



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కు వేంపల్లె తెలుగుతమ్ముళ్లు సంఘీభావం తెలిపారు. శనివారం సూళ్లూరుపేట నియోజకవర్గంలో జరిగిన యువగళం పాదయాత్రకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారధిరెడ్డి, టీడీపీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టరు మహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. లోకేష్‌బాబుతో కలిసి 16కిలోమీటర్ల పాదయాత్ర చేసినట్లు మహ్మద్ షబ్బీర్ తెలిపారు. టీడీపీ తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు అన్నారెడ్డి బాలస్వామిరెడ్డి, జిల్లా పార్లమెంట్ ఉపా ధ్యక్షుడు జగన్నాథరెడ్డి, పి.వి.రమణ, భాస్కర్‌రెడ్డితో పాటు పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీవేంకటేశ్వరస్వామి మొక్కుతీర్చుకొన్న గంటా నరహరి

మదనపల్లె, జూన్ 24 ప్రభాతవార్త :



రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర స్వామిని టిడిపి రాజంపేట పార్లమెంటు అభ్యర్థి గంటానరహరి మొక్కుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువు అవుతున్నాయని, దోపిడి, హత్యలు పెరిగిపోతున్నాయని తెలియజేశారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో హత్యలు జరుగుతున్నా ప్రభుత్వం చలించడం లేదన్నారు. కావున రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని శ్రీవేంకటేశ్వరస్వామిని మొక్కుకొన్నట్లు నరహరి తెలిపారు.

# ద్విచక్ర వాహన ప్రయాణంలో రైతు బ్యాగు గల్లంతు

గోపవరం,జూన్ 24 ప్రభాతవార్త;

మండలంలోని మడకలవారి పల్లెకు చెందిన కె,వెంకటరెడ్డి అనే రైతు ఈ నెల 20న బద్వేలు నుంచి తన స్వగ్రామమైన మడకలవారిపల్లెకు ద్విచక్ర వాహనంలో వెలుతుండగా ఆయన బ్యాగు గల్లంతైంది, అందులో ఆయన కుమారుడు కె, వెంకట పవన్‌కుమార్‌రెడ్డికి సంబందించిన పదవ తరగతి సర్టిఫికెట్ పోయినది. ఎవరికైనా దొరికిన 8184881579 అనే పోను నెంబరుకు తెలియ చేయగలరు.

# గుంతలమయంగా రోడ్డు - పట్టించుకోని అధికారులు : సిపిఐ

పోరుమామిళ్ళ రూరల్, జూన్ 24ప్రభాతవార్త:



పోరుమామిళ్ళ పట్టణంలో నడిరోడ్డు పైన గుంతలు పడి తీవ్ర ఇబ్బందులు, అవస్థలు పడుతున్న విషయం తెలుసు కున్న సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో శనివారం రోడ్డు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరుమామిళ్ళ పట్టణంలోని వెంకటేశ్వరస్వామి గుడి వద్ద రోడ్డులో మోకాళ్ల లోతు గుంతలు ఏర్పడంతో రేషన్ బియ్యం, లారీ గుంతలో టైర్ దిగపడి బియ్యం బస్తాలు నీఇలో పడి పోవడం జరిగిందన్నారు. ఆర్అండ్‌బి అధికారులు కానీ, కాంట్రాక్టర్లు కానీ ఇబ్బందులు చూసిన పాపాన పోలేదన్నారు. ఎవరు ఎటుపోతే మాకేంటి అన్న దొరణితో అధికారులు ఉండడం బాధాకరమన్నారు. వెంటనే రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చి ప్రజలకు ఇబ్బం దులు లేకుండా చూడాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కేశవ, ఆటో యూనియన్ నాయకులు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ముద్రగడ కాపుల ద్రోహిగా మారొద్దు

జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల

మదనపల్లె, జూన్ 24 ప్రభాతవార్త :



జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ను దూసిస్తే యావత్తు కాపులను దూషిం చినట్లేనని జనసేన ఉమ్మడి చిత్తూరుజిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరామ్ అన్నారు. ముందుగా ఆయన శనివారం పట్టణంలోని శ్రీక్రిష్ణదేవరాయ సర్కిల్‌లో శ్రీక్రిష్ణదేవరాయుల విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ ముద్రగడ పద్మనాభానికి మంచి బుద్ధి ప్రసాధించాలని కోరు కొన్నాడు. కాపుల రాజ్యాధికారం కోసం పాటుపడుతున్న పవన్‌కళ్యాణ్‌పై ముద్ర గడ దూషణలకు దిగడం దారుణమన్నారు. కాంగ్రెస్, వైకాపా ప్రభుత్వాలు అధికారం లో ఉన్నప్పుడు కాపుల రిజర్వేషన్ అంశం మాట్లాడకుండా కేవలం లేఖలు రాస్తూ కాలం గడపడం ఆయనకే దక్కిందన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఉద్యమాలు చేసి కాపులను గందరగోళం చేశారన్నారు. పవన్‌కళ్యాణ్ పై విమ ర్శలు చేయడం మానుకోవాలన్నారు. కార్యక్రమంలో అడపా సురేంద్ర, గౌతం, జంగాల, కుమార్, రెడ్డమ్మలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రభుత్వమే ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించాలి: ఎస్ఎఫ్ఐ

పోరుమామిళ్ళ రూరల్, జూన్ 24ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ మండలంలో శనివారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ప్రభుత్వ కళాశాలలో చదువుతున్నటువంటి ఇంటర్మీడియట్ విద్యార్థులందరికీ ప్రభుత వ్వమే ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వీరపోగు రవి నిరసన వ్యక్తం చేసి మండల ఆర్ఐ సుధాకర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులందరూ పేద పిల్లలు కనీసం పుస్త కాలు కొనలేని విధంగా పరిస్థితి. దీనిని ఈ ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందించాలని వారు కోరారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు విజయభాస్కర్, చెన్నకృష్ణ, గురుమోహన్, వంశీ, ఖలీల్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి డిపోలో ఉద్యోగులకు సన్మానాలు

మదనపల్లె, జూన్ 24 ప్రభాతవార్త :



మదనపల్లె ఆర్టీసి వన్‌డిపో నందు శనివారం ఆదర్శ ఉద్యోగులకు అభినం దన సభ ఏర్పాటు చేసి సన్మాన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డిపిటిఓ పి.రాము, వివిఎస్ఆర్ గ్రాండు అధినేత సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపిఎస్ఆర్టీసి సంస్థలో పనిచేయడం ఎవరికి రాదని మానవసేవయే మాదవ సేవ అని తెలియజేశారు. ప్రతి ఉద్యోగి డ్యూటీ లను కష్టపడి కాకుండా సంతోషంగా ఇష్టపడి చేయాలన్నారు. ఇటీవల డిపోకు ఆదాయానికి కృషి చేసిన ఉద్యోగులందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎం.వెంకటరమణారెడ్డి, డ్రైవర్లు, కండెక్టర్లు పాల్గొన్నారు.

# టమోటా మార్కెట్‌లో జాక్‌పాట్‌ను రద్దు చేయాలి

జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి

మదనపల్లె, జూన్ 24 ప్రభాతవార్త :



టమోటా మార్కెట్‌యార్డులో జాక్ పాట్ విధానాన్ని రద్దు చేసి రైతులకు న్యాయం చేయాలని జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి తెలిపారు. శనివారం మార్కెట్‌యార్డులో ఆయన పార్టీ కార్యకర్తలతో కలసి జాక్‌పాట్ విధానం, అధిక కమీషన్‌పై నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియాలోనే అతిపెద్ద టమోటా మార్కెట్‌గా పేరుగాంచిన మదనపల్లె టమెటా మార్కెట్‌లో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. అధికారులు టమోటా మండీ యజమానులకు నోటీసుల జారీ చేసి జాక్‌పాట్, కమీషన్ వసూలు విధానాన్ని రద్దు చేయాలన్నారు. నాలుగురోజుల్లోపు చర్యలు తీసుకోకపోతే అఖలపక్షం పార్టీ నాయకులతో కలసి మార్కెట్‌యార్డును ముట్టడిస్తా మని సూచించారు. అనంతరం మార్కెట్‌యార్డు సెక్రటరి అభిలాష్‌కు వినతిపత్రం అందజేశారు. సెక్రటరీ మాట్లాడుతూ ఇప్పటికే మండీలో జాక్‌పాట్, కమీషన్ విధానాన్ని రద్దు చేయడం జరిగిందన్నారు. నిరసన కార్యక్రమంలో జనసేన నాయకులు జంగాల శివరామ్, గ్రానైట్‌బాబు, జంగాల గౌతం కుమార్, రెడ్డమ్మ, జయ, అబాస్, సత్యా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి ప్రత్యేక పూజలు

గోపవరం,జూన్ 24 ప్రభాతవార్త;

మండలంలోని వల్లెరవారిపల్లెకు సమీపంలో వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి ఆషాడ మాసం మొదటి శనివారం వైభవంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు.సమీప గ్రామాలనుంచి అదిక శాతం భక్తులు పాల్గొన్నారు.చీడ పీడల భారిన పడి తీవ్ర ఇబ్బందులకు గురైన ఎంతో మంది అభాగ్యులకు శ్రీ స్వామి దర్శనంతో వారి జీవితంలోకి నూతన వెలుగు రేఖలు వ్యాప్తి చెందుతున్నాయి.అనంతరం కన్నుల పండుగగా స్వామి అలం1 కరణ లను భక్తులు తిలకించారు. హాజరైన భక్తులకు తీర్ధ ప్రసాదాల ను అంద చేసారు.ఆలయ పూజారి శ్రీ పెంచలయ్య ఆద్వర్యంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. భక్తులందరికి సంపూర్ణారోగ్యాన్ని ప్రసాదించడమే కాకుండా వారి అభివృద్ధి విషయమై పూజారి పెంచలయ్య ప్రత్యేక పూజలను శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిర్వహిం చారు. వీడియో కాల్ ద్వారా సుదూర ప్రాంతంలోని అనేక మంది భక్తులు స్వామిని దర్శించు కొన్నారు.రైల్వే కోడూరు నియోజక వర్గానికి చెందిన వెంకటకృష్ణ ధర్మపత్ని విజయలక్ష్మి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహాయాన్ని అందచేసారు. కార్యక్రమంలో ప్రజలు పాల్గొ న్నారు. ప్రతి వారం జరిగే ఈ పూజా కార్య క్రమాల పట్లా భక్తులు ఆనందోత్సాహాలను వ్యక్తం చేస్తున్నారు.

# మహిళా కళాశాలలో జాతీయసదస్సు

మదనపల్లెక్రైం, జూన్ 24 ప్రభాతవార్త :



పట్టణంలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో రెండురోజులుగా జాతీయ సదస్సులు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సదస్సులో శనివారం కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ ఆర్.క్రిష్ణవేణి మాట్లాడుతూ అందరి సహకారంతో జాతీయ సదస్సు విజయవంతమైందన్నారు. అజాదీక అమృత్ మహోత్సవంలో భాగంగా జాతీయ సదస్సును నిర్వహించామని మహిళ లు అభివృద్ధి, సవాళ్ళు అనే అంశంపై ఈ సదస్సు నిర్వహించినట్లు పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్ళ సందర్భంగా మహిళలు ముందు ఎలా ఉన్నారు. ఇప్పుడేలా ఉన్నారో అన్న పరిశోదనల పత్రాలను అధ్యాపకులు, విద్యార్థులు సమర్పించారు. ముందుగా సంయుక్త సంచాలకులు డాక్టర్ కె.బాబు, యోగి వేమన యూనివర్శిటి డాక్టర్ ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు విద్యను అభ్య సించి ఆర్థికంగా తన కాళ్ళమీద నిలబడినపుడే ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాలలో రాణించగలరని తెలిపారు. కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు జ్యోతి, శ్రీదేవి, శివపార్వతి, పరుశురాం, వాసు, విష్ణుప్రియ, సమత, మోహన్ బాబు, సుబ్బ రాయుడు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# వందశాతం లక్ష్యసాధనగా పనిచేయాలి

డిపిఎంఓ డాక్టర్ లోకవర్థన్

మదనపల్లెక్రైం, జూన్ 24 ప్రభాతవార్త :



మదనపల్లె రూరల్ మండలంలోని సిటిఎం గ్రామ పంచాయితీలోని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాన్ని డిపిఎంఓ డాక్టర్ లోకవర్థన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యకేంద్రంలోని రికార్డులు పరిశీలిం చి సిబ్బందితో సమావేశం అయ్యారు. ఎన్‌సిడి, సిడి సర్వే, ఆరోగ్యశ్రీ, ఏఎన్ఎం, వెక్టార్ కంట్రోల్ హైజీన్‌ఆప్, ఆర్.సి.హెచ్ పోర్టల్ నిర్వహణ, అనిమియా ముక్త్ భారత్, గ్రామ పారిశుద్య, పోషణ, జన ఆరోగ్య సమితి వంటి వాటిపై సమీక్ష నిర్వహించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో వందశాతం లక్ష్య సాధనకు అను గుణంగా పనిచేసి జిల్లాకు మంచిపేరు తేవాలని సిబ్బందికి సూచించారు. ఎండలు అధికంగా ఉన్నందున వడదెబ్బ, అతిసార కేసులు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన మేరకు సెలైన్ బాటిల్స్‌ను నిల్వ ఉంచుకోవాలన్నారు. అనంతరం వార్డులో అతిసార చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. కార్య కమంలో జిల్లా ఎస్‌సిడి నోడల్ అధికారి డాక్టర్ శేషగిరిబాబు, స్థానిక వైద్యులు డాక్టర్ జాన్సీ, హెల్త్ ఎద్యు కేటర్ మహమ్మద్‌రఫి, సిహెచ్ఓ ఆరోగ్య పర్యవేక్ష కులు, స్టాఫ్‌నర్సులు, ఫార్మసిస్ట్ పాల్గొన్నారు.

# జగనన్న సురక్షను సద్వినియోగంచేసుకోండి

సర్పంచ్ చంద్రశేఖర్

రామసముద్రం, జూన్ 24 ప్రభాతవార్త



అర్హులకు పథకాలు అందేందుకు ప్రభుత్వం ఎంతో ఉన్నతాశయంతో ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ చంద్రశేఖర్ తెలిపారు. శనివారం చెంబకూరు గ్రామ పంచాయితీ కేంద్రంలోని గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటా వాలంటీర్లు,సచివాలయ ఉద్యోగులు సర్వే నిర్వహించి అర్హులను గుర్తించి వారికి ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపడు తున్న సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ శ్రీనివాసులు, గ్రామ కార్యదర్శి మునుస్వామినాయక్, ఎంపి టిసి క్రిష్ణప్ప, విశ్రాంత ఉపాధ్యాయులు కొం డప్ప, హరీష్, జూనియర్ లైన్‌మెన్ జానూ, మైనార్టీ నాయకులు షంషీర్, ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్ఈబి సిఐపై చేస్తున్న తప్పుడు ప్రచారాలు నమ్మకండి

ఎస్ఈబి ఏఈఎస్ రాధాక్రిష్ణ వెల్లడి

మదనపల్లెక్రైం, జూన్ 24 ప్రభాతవార్త:



ములకలచెరువు ఎస్ఈబి సిఐపై కొందరు ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తున్నారని అవాస్తవాలు నమ్మరాదని మదనపల్లె ఎస్ఈబి ఏఈఎస్ రాధాక్రిష్ణ వెల్లడించారు. శనివారం స్థానిక ఏఈఎస్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ములకలచెరువు ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో గత ఐదున్నర నెలలుగా 99నాటుసారా కేసులు పట్టి 59 మందిని అరెస్టు చేశామన్నారు. దీంతో పాటు 711 లీటర్ల ఎన్‌డీపీఎల్(కర్నాటక) మద్యంను స్వాధీనం చేసుకొని 26కేసులు నమోదు చేసి 38మందిని అరెస్టు చేశారన్నారు. కొంతమంది గిట్టని వారు సిఐ మల్లిక అక్కడి సిబ్బందిపై ఆరోపణలు చేయడం తగదన్నారు. ఉన్నతాధికారులు ఈ విషయమై విచారణ చేస్తున్నారని నిజానిజాలు తెలిసాక బాధ్యులపై చర్యలు తీసుకంటామన్నారు. ఎస్ఈబీ సిఐ మల్లిక మాట్లాడుతూ తాను ములకల చెరువు లో బాధ్యతలు చేపట్టాక నాటుసారా రవాణా, విక్రయాలు కట్టడి చేయడంతో పాటు కర్నాటక మద్యం అక్రమ రవాణాపై రాజీ లేకుండా కేసులు పెడుతున్నా మన్నారు. కొంతమంది తమపై ఆరోపణలు చేయడం అవాస్తమమన్నారు.

# సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

తహశీల్దారు ధనుంజయ

పీలేరు, జూన్ 24 ప్రభాతవార్తః



ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష కార్య క్రమం ప్రారంభించినట్లు తహశీల్దారు ధనుంజయులు అన్నారు. శనివారం దొడ్డి పల్లె పంచాయతీ అగ్రహారం గ్రామంలో తహశీల్దారు ధనుంజయులు, రెవెన్యూ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి వారికి ఉన్న సమస్యలను గురించి అడిగి తెలుసుకునే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించింది. మీ సమస్యలు ఏవైనా ఉంటే మాకు తెలియజేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తహశీల్దారు వెంట రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మదనపల్లె పురపాలక సంఘము

### ఈ-ప్రొక్యూర్మెంటు టెండరు నోటీసు

మదనపల్లె పురపాలక సంఘము నందు క్రింద తెలిపిన పనులకు గాను ఈ-ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది

| వ.నెం. | Funds | Name of the work& Tender ID Nos | పనుల సంఖ్య | పని అంచనాల మొత్తము(ECV) |
|---|---|---|---|---|
| 1 | GGMP | 637068, 637075,637084, 637090, 637101, 637111, 637117, 637123, 637132, 637139, 637146, 637155, 637186, 637194, 637208, 637215,637222,637227,637235, 637245, 637246,637249,637251,637256, 637258, 637263,637266,637269,637272, 637278, | 30 | 201.24 లక్షలు |

పై పనులకు సంబంధించిన పూర్తి వివరముల కొరకు వారి e procurment market place నందు చూడవలెను.
మరియు ఆఫీసు పనివేళలలందు సంబంధిత అధికారులను సంప్రదించగలరు.
బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు మొదలు తేది : 24.06.2023 11.00 A.M.
బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు చివరి తేది : 10.07.2023 11.00 A.M.
బిడ్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివరి తేది : 10.07.2023 11.15 A.M.
షరతులు : ఏ కారణము తెలుపకుండా టెండరును పాక్షికముగా కాని, పూర్తిగా కాని రద్దుపరచుటకు/నిరాకరించుటకు కమీషనరు వారికి పూర్తి అధికారములు కలవు.

కమీషనరు, మదనపల్లె పురపాలక సంఘము

## చల్లా ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదానం

ప్రొద్దుటూరు జూన్ 24, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలో 14 మాసాలుగా సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీకృష్ణ దేవాలయ యాదవ సేవా సమితి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం అన్నదానం కొనసాగుతోంది. అందులో భాగంగానే శనివారం స్థానిక పాత బస్టాండు ఆవరణలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి ఆశయా లే స్ఫూర్తిగా అన్నదానంలోనే తనకు ఆత్మసంతృప్తి కలుగుతుందని తెలిపారు. తనకు శక్తి ఉన్నంత మేరకు అన్నదాన కార్యక్రమాలను కొనసాగిస్తానని తెలిపారు. ప్రతి నెలలో ఐదు రోజులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొ న్నారు. అన్నదానం ద్వారా ఎంతో మందికి అన్నం పెట్టి కడుపులు నింపుతున్న చల్లా రాజగోపాల్ దాతృత్వానికి పాల్గొన్నవారు సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో భగవంతుడు ఆయనకు మరింత శక్తిని ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్ మూరబోయిన శ్రీనివాస యాదవ్ చింతల రాఘవేంద్ర యాదవ్ సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం పట్టణ ఉపాధ్యక్షులు రామచంద్ర రాజురామయ్య గౌడ్ నాయి బ్రాహ్మణ జిల్లా ఉపా ధ్యక్షులు శ్రీనివాసులు సీతంపల్లి రమణ బంకు శివ ట్రైలర్ ప్రసాద్ ఈశ్వర్ రెడ్డి యేసునాథరెడ్డి హరీష్ రామయ్య యాదవ్ పాల్గొన్నారు.

## పడకేసిన సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు జూన్ 24, ప్రభాతవార్త



కొన్నేళ్లుగా పడకేసిన ప్రజా సమస్యలను జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పరిష్కారం చేయడమే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు శనివారం స్థానిక ఏడవ వార్డులోని ఏడవ సచివా లయంలో గ్రామ వాలంటీర్లకు గృహ సారథులకు సచివాలయ కన్వీనర్లకు జగ నన్న సురక్ష కార్యక్రమ శిక్షణా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రజల ముంగిటకే పరిపాలన కొనసాగిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దేనని తెలిపారు జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతో ప్రయోజన కరమవుతుందన్నారు వ్యక్తిగత అవసరాల కోసం ప్రభుత్వం చేత అందుకునే సేవలను జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వేగవంతంగా ఉచితంగా అందించడం సంతోషకర మన్నా రు. సచివాలయ మండల స్థాయి అధికారి లక్ష్మీదేవి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు వెళ్లి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు అరె సమ స్య లను తెలుసు కొని వాటి పరిష్కారాలను పరిష్కరించాలో వివరించారు.ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగ శేషారెడ్డి ఏడవ వార్డు కౌన్సిలర్ గుర్రం లావణ్య 7వ వార్డు వైసిపి ఇన్చార్జ్ గుర్రం రవి ప్రకాష్ వైసిపి పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు తొగట వీర క్షత్రియ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు బండారు సూర్యనారాయణ కౌన్సిలర్లు కమాల్ భాష పాల్గొన్నారు

## విద్యుత్తు ఛార్జీల పెంపుపై నిరసన

జమ్మలమడుగు, జూన్ 24, ప్రభాతవార్త:



జమ్మలమడుగు ఆర్అండ్‌బీ అతిథి గృహంలో శనివారం ఉదయం స్మార్ట్ మీటర్ల బిగింపు, ట్రూఅప్, సర్దుబాటు కస్టమర్ సర్వీస్ ఛార్జీల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చప్పుడు కాకుండా చాప కింద నీరులా ప్రజలపై విద్యుత్తు భారాలను మోపడాన్ని నిరసిస్తూ సీపీఎం పట్టణ కార్యదర్శి వీరనాల శివ నారాయణ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఎం కార్యదర్శి శివనారాయణ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, చేనేత ఐక్య వేదిక సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కాటా రామదాసు, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు బిర్రు నెల్సన్, మాల మహానాడు రాయలసీమ జిల్లాల కార్యదర్శి పొన్నతోట జయచంద్ర, ఆల్ ఎస్సీ, ఎస్టీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.శ్రీను, బుడగ జంగం సంఘం జిల్లా అధ్యక్షులు నల్లప్ప, మానవతావాదుల సంఘం నాయకులు సంతోష్, జాతీయ చేనేత ఐక్యవేదిక దక్షిణ భారత దేశ కన్వీనర్ కొండప్ప, ఆర్ఎస్ఓ నాయకులు లింగమయ్య, ఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పాములేటి, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై విద్యుత్తు భారాలు మోపి ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. రైతుల మోటార్లకు మీటర్లు పెట్టాలని నిర్ణయించడం శోచనీయమన్నారు. సమావేశంలో దళిత సంఘం నాయకులు బిర్రు పిలీప్, చేనేత కార్మిక సంఘం నాయకులు పల్లా లక్ష్మీనారాయణ, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### – జిల్లా ఎస్పీ గంగాధర్‌రావు

కలికిరి, జూన్ 24, ప్రభాతవార్త:



నేరాల నియంత్రణపై పోలీసు సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆర్.గంగాధం రావు పోలీసు సిబ్బందిని ఆదేశించారు. శనివారం కలికిరి మండలంలో జిల్లా ఎస్పీ సుడిగాలి పర్యటన చేశారు. శనివారం ఉదయం కలికిరి పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఇటీవల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టి ఎస్సై ఎస్.కె.రహీముల్లా చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను అతి తక్కువ కాలంలో చేదించడంలో చురుకైన పాత్ర వహించడంపై ఎస్పీ ఎస్సై రహీముల్లాను అభినందించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందికి మండల కేంద్రంలో తీసుకోవాల్సి న చర్యలపై పలు సూచనలు ఇచ్చారు. రాత్రి వేళల్లో గస్తీలు ముమ్మరం చేయాలని మండల కేంద్రంలో ఎవరైనా బయటి ప్రాం తాల వారు సంచరిస్తుంటే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఎస్పీ పోలీసు అధి కారులను ఆదేశించారు. కార్యక్రమంలో వాల్మీకిపురం సీఐ సురేష్‌కుమార్, కలికిరి ఎస్సై ఎస్.కె.రహీముల్లా, ఏఎస్సై మధుసూదనాచారి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ

ప్రొద్దుటూరు క్రైం, జూన్ 24, ప్రభాతవార్త:

రెండేళ్ల క్రితం రాజుపాళెం పరిధిలో రోకలి బండతో తలపై మోది ఒకరిని హత్య చేసిన కేసులో ఇటీవల నేర నిర్ధారణ కావడంతో ముద్దాయికి యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ.5లక్షలు జరిమానా విధించిన సంగతి తెలిసిందే ఈ కేసులో ముద్దాయికి శిక్ష పడేలా కృషి చేసిన సిబ్బందిని శనివారం జిల్లా ఎస్పీ అన్బురాజన్ కడప నగరంలోని పెన్నార్ కాన్ఫరెన్స్ హాలులో నందు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేరణకుమార్ సిబ్బందిని అభినందించారు.

## స్పెషల్ బ్రాంచి సిబ్బంది సేవలు అభినందనీయం

### – జిల్లా ఎస్పీ అన్బురాజన్

కడప క్రైం, జూన్ 24, ప్రభాతవార్త:




పోలీసు శాఖలో స్పెషల్ బ్రాంచి సిబ్బంది పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ ఇటీవల కాలంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన స్పెషల్ బ్రాంచి సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ప్రొద్దుటూరు అదపు ఎస్పీ ప్రేరణ కుమార్, స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ ప్రవీణ్‌కుమార్, ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్ఎస్ఎస్‌వీ కృష్ణారావు, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్‌లు వెంకట కుమార్, బి.రాజ ప్రభాకర్ జిల్లాలోని పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన శ్రీసద్గురు సమర్థ నారాయణ స్వామివారి 33వ ఆరాదన

ప్రొద్దుటూరు క్రైం, జూన్ 24, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు మండల పరిధిలోని ఉప్పరపల్లె క్షేత్రంలో గల శ్రీ సద్గురు సమర్థ నారాయణ ఆశ్రమంలో శ్రీ సద్గురు సమర్థ నారాయణ మహారాజుల వారి 33వ ఆరాధన కార్యక్రమాలు శనివారం ఘనంగా ప్రారంభమైనట్లు ఆలయ నిరా హకులు తెలిపారు. ఇందులో భాగంగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, కలశ స్థాపన, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ఠ, శ్రీ ప్రతాపమారుతీ స్వామి వారికి శ్రీ సద్గురు సమర్థ రామదాస స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం, అన్న ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి పోరుమామిళ్ల నుంచి శివరామానంద సరస్వతి స్వామివారు, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డిలు పాల్గొన్నారు.

## శిక్షణ పూర్తి చేసుకున్న వ్యవసాయాధికారి



జమ్మలమడుగు, జూన్ 24, ప్రభాతవార్త:

ముద్దనూరు మండల వ్యవసాయాధి కారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి వ్యవసాయ విస్తరణ విద్యా సంస్థ, రాజేంద్ర నగర్‌లో 5 రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని విజయవంతంగా పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట కోత నిర్వహణ, పంట ఉత్పత్తుల విలువ జోడింపు వ్యవసాయ ఉద్యానశాఖల్లో విస్తరణపై శిక్షణ పొందినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కోర్స్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ గారి ఆధ్వర్యంలో 5 రోజుల పాటు శిక్షణ సాగింది. శిక్షణ అనంతరం ఈఈఐ డైరెక్టర్ ఎం.జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా శిక్షణ ధ్రువపత్రం అందుకున్నట్లు ఆయన తెలిపారు. డైరెక్టర్ శిక్షణ పొందిన అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు నేర్పి వారికి అవగాహన కల్పించి వారు పండించిన ఉత్పత్తులకు విలువలు జోడింపు ద్వారా వ్యవసాయం లాభసాటిగా ఉండేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. తదుపరి శిక్షణ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ శిక్షణ పొందిన అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు మంచి సేవలందించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ వ్యవసాయాధి కారులు డి.శ్రీనివాసరెడ్డి, విజయకుమార్, నాగసరోజ, మాధురి, తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా రాష్ట్రాల అధికారులు పాల్గొన్నారు.

## గూడెంచెరువులో కంటి వెలుగు కార్యక్రమం

జమ్మలమడుగు, జూన్ 24, ప్రభాతవార్త:



సర్వేంద్రియానాం నయనం ప్రధానం. ఈ మాటకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కంటి వెలుగు పథకం జమ్మలమడుగు మండలం గూడెం చెరువు గ్రామంలో డా.తస్మియా, డా.దీపికా ఆధ్వర్యంలో డా.ఎం.ఎస్. తేజ గూడెం చెరువు సచివాలయంలో ఉచితంగా కంటి పరీక్షలు చేశారు. ఆశించిన లక్ష్యం కంటే విజయవంతంగా కొనసాగుతూ అందరి ప్రశంసలు అందుతోంది. కంటి వెలుగు ప్రోగ్రాంను మోరగుడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యువ వైద్య బృందం ఉత్సాహవంతంగా ముందుకు తీసుకెళ్తున్న కారణంగా మండల పరిధిలో పల్లె పల్లెలో విశేష స్పందన లభిస్తోంది. రాష్ట్రంలో అంధత్వ నివారణ, కంటి చూపు బాగా లేక ఇబ్బంది పడుతున్న వారి కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం కంటి వెలుగు పేరిట బృహత్తరమైన కార్యక్రమం చేపట్టింది. సాధారణంగా కంటి పరీక్షలు చేయించుకోవాలన్నా, కంటి ఆపరేషన్ చేయించుకోవాలన్నా ఖర్చుతో కూడుకున్న పని అలాంటిది జగనన్న ప్రభుత్వంలో ఉచితంగా నిర్వహించడంతో ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని వైద్యులు తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా అవ్వా, తాతలకు, విద్యార్థులకు వివిధ దశల్లో పరీక్షలు నిర్వహించి కంటి చూపు సమస్యలకు పరిష్కారాన్ని చూపుతోంది. ఇలా జమ్మలమడుగు మండలంలోని గ్రామాల్లో ఆప్తాలిక్ వైద్య అధికారుల కృషి ఎందరో జీవితాల్లో వెలుగులు నింపుతోంది. అందరి ప్రశంసలు అందుకుంటోంది. కంటి వెలుగు పథకంలో ఇచ్చే కంటి అద్దాలు నాణ్యతమైనవి ఇవ్వడం, శస్త్ర చికిత్స అనంతరం పర్యవేక్షణ శ్రద్ధగా చేయడం వల్ల ఈ ప్రాంతంలో ప్రజల నుంచి స్పందన బాగుందని మోరగుడి ప్రాథమిక వైద్యాధికారులు దీపికా, తస్మియా, తేజలు తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్‌వో ఏఎన్ఎం సలోని, ఆశా, లలిత కుమారి మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## అటవీశాఖ అధికారులపై వరద ఆగ్రహం

ప్రొద్దుటూరు జూన్ 24, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పరిధిలో మోడరన్ సామిల్ ఏర్పాటుకు అటవీ శాఖ అనుమతుల కోసం లక్షలకు లక్షలు లంచం డిమాండ్ చేసిన అటవీశాఖ అధికారులపై మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులు రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక డివిజనల్ అటవీశాఖ కార్యాలయానికి చేరుకొని డిఎఫ్ఓ దివాకర్ పై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మోడల్ సామిల్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నా అడిగిన లంచం ఇవ్వలేదని అనుమతులు ఇవ్వకుండా కాలయాపన చేయ డం దారుణమన్నారు. ఈ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అటవీశాఖ ఉన్నత అధికారులకు ఆయన ఫిర్యాదు చేశారు. డివిజన్ పరిధిలోని అటవీ భూములను ఆక్రమిస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోలేదని అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 1వ వార్డులో జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ

ప్రొద్దుటూరు జూన్ 24, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో విద్యకు పెద్ద పీట వేస్తూ జగనన్న విద్యా కానుక ద్వారా విద్యార్థులకు అవసరమైన పాఠ్య పుస్తకా లు నోటు పుస్తకాలు బూట్లు సాక్షులు బెల్టు తదితర వస్తువులతో కలిపి ఉన్న కిట్లను ఒకటవ వార్డులోని బొల్లవరం పాఠశాలలో వార్డు కౌన్సిలర్ పందిటి సరోజమ్మ సచివాలయ మండల కన్వీనర్ కాకర్ల నాగశేషారెడ్డిలతో కలిసి వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసిం హారెడ్డి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యా విధానంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చి నాడు నేడు పథకం ద్వారా పాఠశాల రూపురేఖలే మార్చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్ రెడ్డి దేనని పేర్కొన్నారు. విద్యను ప్రోత్సహించేందుకు అమ్మఒడి ద్వారా తల్లుల ఖాతాలలో 15వేలు నగదును జమ చేస్తున్నారన్నారు. జగనన్న వసతి దీవన లాంటి పథకాలతో రాష్ట్రం లో విద్యకు పెద్దపీట వేశారని తెలిపారు కార్యక్రమంలో ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గోన ప్రభాకర్ రెడ్డి స్థానిక వైసీపీ నాయకులు చాడ లక్ష్మిరెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాలు..

జమ్మలమడుగు, జూన్ 24, ప్రభాతవార్త:

పెద్దముడియం మండలంలోని అందరూ సచివాలయ సిబ్బందికి మరియు వాలంటీర్లకు జగనన్న సురక్ష కార్యక్రమాల గురించి పెద్దముడియం ఎంపీడీవో షెడ్యూలు విడుదల చేశారు. ఈ సందర్భంగా జగనన్న సురక్ష క్యాంప్‌ను 7 రోజుల ముందు మాత్రమే సర్వే చేసేందుకు క్లస్టర్‌లోని పేర్లు చూపించడం జరుగు తుందన్నారు. వాలంటీర్లు గ్రామ వార్డు వాలంటీరులు యాప్ నందు జగనన్న సురక్ష కార్యక్రమం సర్వే మొదలవుతుందన్నారు. ఈ విషయాన్ని గమనించి ఇంటింటి సర్వే ప్రారంభించాలని తెలిపారు.

## ప్రజా ప్రయోజిత, న్యాయ సేవలపై అవగాహన సదస్సు

కడప లీగల్, జూన్ 24, ప్రభాతవార్త:

కడప న్యాయ సేవాదన్‌లో ప్రజా ప్రయోజిత మరియు న్యాయ సేవలపై అవగాహన సదస్సు శనివారం జరిగింది. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.శ్రీనివాస ఆంజనేయమూర్తి ఆద్వర్యంలో శాశ్వత లోక్ అదాలత్ మరియు పబ్లిక్ యుటిలిటీ సేవల ఛైర్మన్ స్వర్ణ ప్రసాద్, ఎం.ప్రదీప్‌కుమార్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి, ఫుల్ అడిషనల్ ఇన్‌ఛార్జి సెక్రటరీ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కడప వారు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాశ్వత లోక్ అదాలత్ పబ్లిక్ యుటిలిటటీ సేవల గురించి తెలిపారు. అందులో రవాణా సేవలు, పోస్టల్, టెలిఫోన్ సేవలు, విద్యుత్తు సరఫరా కాంతి లేదా నీరు, ప్రజా సంరక్షణ లేదా పారి శుద్ధ్యం, ఆసుపత్రిలో సేవలు డిస్పెన్సరీ, బీమా సేవా, బ్యాంకింగ్, ఫైనాన్సియల్ సంస్థ లు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, విద్యా లేదా విద్యా సంస్థలు, హౌసింగ్ రియల్ ఎస్టేట్ సేవలు, ఇతర ఆర్థిక సేవలపై అవగాహన కల్పిం చారు. సత్వర విచారణ హక్కు, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-21 ప్రకారం ప్రాథమిక హక్కుగా వ్యాఖ్యానించడబడింది. భారత రాజ్యాగంలోని ఆర్టికల్-39ఏ, తగిన చట్టం లేదా పథకాల ద్వారా పౌరులందరికీ ఉచిత న్యాయ సహాయం మరియు సమాన న్యాయం అందించాలని రాష్ట్రాలను నిర్దేశిస్తుంది. రాజ్యాంగ బాధ్యత దృష్ట్యా, సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత మరియు సమర్థవంతమైన న్యాయ సేవలను అందించడానికి మరియు లక్ష్యాన్ని సాధించడానికి భారత పార్లమెంటు, లీగల్ సర్వీస్ అథారిటీ యాక్ట్, 1987ను రూపొందించింది. లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్ 1987 9.11.95 నుంచి అమలులోకి తీసుకురావడం జరిగింది. లోక్‌అదాలత్‌లో పార్టీలు ఎలాంటి రాజీకి లేదా పరిష్కారానికి రాకపోతే చట్ట ప్రకారం తీర్పుల కోసం రెగ్యులర్ కోర్టులకు తిరిగి పంపుతూ పార్టీలకు సలహా ఇవ్వడం జరుగుతుంది. శాశ్వత లోక్ అదాలత్, పార్టీల మధ్య వివాదంలో ఉన్న విషయాన్ని సామరస్యపూర్వకంగా పరిష్కారం ద్వారా లేదా అర్హతల ఆధారంగా పరిష్కరించడం జరుగుతుంది. ప్రజా వినియోగ సేవల కోసం శాశ్వత లోక్ అదాలత్‌లను ఏపీలో 2006-07లో గుంటూరు, విశాఖ, చిత్తూరు, కడపలో 2012లో అనంతపురం, తూ.గో, కృష్ణా, ప్రకాశం, శ్రీకాకుళంలో, 2023లో విజయనగం, ప.గో, ఏలూరు, కర్నూలు, నెల్లూరులో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అధికారులు, లోక్ అదాలత్ మెంబర్లు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కీలకపాత్ర మహిళా సంఘాలదే..

తంబళ్లపల్లె, జూన్ 24, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని మహిళా సంఘాలు జగనన్న సురక్ష పథకం అవగాహన కల్పనలో కీలక పాత్ర పోషించాలని కమ్యూనిటీ కోఆర్డినేటర్ భవానీ శంకర్ పిలుపునిచ్చారు. శనివారం ఐకేపీ కార్యాలయంలో జరిగిన మహిళా సంఘాల సమీక్ష సమావేశంలో జరిగిన మహిళా సంఘాల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి సంఘంలోని సభ్యురాలు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకంపై ఇంటింటా సర్వే ద్వారా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు అందే పలు అంశాలపై క్షేత్రస్థాయిలో స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, ప్రజా ప్రతినిధులు, సచివాలయ అధికారుల సహకారంతో విసదీకరించాలన్నారు. ఈ సమీక్షలో మండల సమైక్య అధ్యక్షురాలు కొటాల కుమారి, సీసీలు రమణ, శ్రీనివాసులు, మండల సమైక్య సభ్యులు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష సద్వినియోగం చేసుకోవాలి

### – ఈఓపీఆర్డీ ఆర్పీ పట్నాయక్

లక్కిరెడ్డిపల్లె, జూన్ 24, ప్రభాతవార్త:



జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారని ఎంపీటీసీ, జేసీ ఎస్ మండల ఇన్‌ఛార్జి లక్ష్మీనారాయణ, ఈఓపీఆర్డీ ఆర్పీ పట్నాయక్‌లు అన్నారు. శనివారం కోనంపేట గ్రామ సచివాలయం పరిధిలో వాలంటీర్ల ద్వారా జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించిన సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేసి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సి న బాధ్యత ఉందన్నారు. ప్రజలకు అవసరమైన 11 సర్వీసులు సర్టిఫికెట్లు వెంటనే ఉచితంగా అందజేస్తారని ప్రజలకు తెలియ జేయాలన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ సౌకత్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు కార్తీక్ రావు, సభాపతి, రెడ్డి బాషా, ఖాదర్‌వలీ, జ్యోస్నా, సాభినా, శ్రీలత పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకం ఇంటింటి సర్వే

పెద్దమండ్యం జూన్ 24 ప్రభాతవార్త



శనివారం పెద్దమండ్యంలో నిర్వహించిన జగనన్నసురక్ష పథకంను సర్పంచ్ బాషా ఆద్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. అరకొర సమస్యలు తప్ప మేజర్ సమస్యలు ఏమీ లేవని అధికారుల దృష్టికి ప్రజలు తీసుకెళ్ళారు. జగనన్న సంక్షేమ పథకాలు అందరికి అందాయా రానివారు ఎవరైనా ఉన్నార అని అడిగి తెలుసుకున్నారు. అయితే అన్నిపథకాలు అందాయని చాలావరకు చెప్పడంతో అధికారులు సంతోషం వ్యక్తం చేశారు. చిన్నచిన్న సమస్యలను సచివాల సిబ్బంది సకాలంలో పూర్తి చేస్తారని ప్రజలకు వివరించారు. ఏసమస్య ఉన్నా వాలంటీర్ల దృష్టికి తీసుకొచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ రాము, ఈవోఆర్డీ జనార్దన, కార్యదర్శి జగన్,ఎంఈవో రామక్రిష్ణా, ఎంపిటీసి జయరాం, కోఆప్షన్ ఖాదర్‌వల్లి, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తున్న కార్పొరేట్ పాఠశాలలు

ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 24, ప్రభాతవార్త

పట్టణంలోని స్థానిక భాష్యం స్కూల్ యాజమాన్యం పసిపిల్లలచే స్కూలుకు సంబంధించిన ప్రచారాన్ని కిలోమీటర్ల కొద్దీ నిర్వహించినా, సకాలంలో అధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు లేవని, శివా లయం సెంటర్లో చాలాసేపు వీరి ర్యాలీ,భాష్యం స్కూల్ బస్సుల వలన ట్రాఫిక్ జామ్ అయిందని భారీ మైకులతో ప్రచారం నిర్వహించారని, పోలీసు లు వీరికి ఏ విధంగా పర్మిషన్ ఇచ్చారో తెలియడం లేదని, ఒకవేళ పర్మిషన్ లేకుంటే పోలీసులు స్కూలు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాపరెడ్డి, రాయలసీమ విద్యార్థి సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీహరిలు ఒక ప్రకటనలో విమర్శించారు. శనివారం ఉదయం 10 గంటల నుంచి రెండు గంటల వరకు, భాష్యం స్కూల్ వారు చిన్న పిల్లలతో ప్రొద్దుటూరు పట్టణ మంతా బ్యానర్లు ఫ్లెక్సీలు చేత పట్టించి ర్యాంకులు అంటూ తిప్పారని, ఎండలకు 11:30 వరకు మాత్రమే స్కూల్లకు పర్మిషన్ ఉన్న, రెండు గంటల వరకు పిల్లలను తిప్పడంలో అధికారుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుందని, కార్పొరేట్ పాఠశాలలు బహిరంగంగా స్కూల్లలో స్టాళ్లు పెట్టి మరి పుస్తకాలు అధిక ధరలకు అమ్ముతున్న చర్యలు లేవని,స్థానిక ఎంఈఓ కార్పొరేట్ పాఠశాలల నుండి ముడుపులు తీసుకుని, ఈ విధంగా కొమ్ము కాస్తున్నారని అయినా ఎంఈఓని తొలగించకపోవడం అన్యాయమని ఈ సందర్భంగా నాయకులు విమర్శించారు.

## కలికిరి ఆసుపత్రి సూపరింటెండెంట్ పుష్పకుమారి బదిలీ

కలికిరి, జూన్ 24, ప్రభాతవార్త:

కలికిరి ప్రభుత్వాసుపత్రిలో సూపరింటెండెంట్‌గా విధులు చేపడుతున్న పుష్పకుమారిని సదుం ఆసుపత్రికి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వారి స్థానంలో రాజంపేట ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న అనిల్ కుమార్‌ను ప్రభుత్వం నియమించింది. కలికిరి ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న స్టాఫ్‌నర్సులు అనితను మదనపల్లె ఆసుపత్రికి, వి.సరస్వతిని వాయల్పాడు ప్రభుత్వాసుపత్రికి, రూపవతిని నగిరికి, విద్యను సదుం ఆసుపత్రికి, ఎం.కృష్ణవేణిని రాయచోటి ఆసుపత్రికి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం స్టాఫ్‌నర్సులు రిలీవ్ కాగా ఆదివారం సూపరింటెండెంట్ పుష్పకుమారి రిలీవ్ అవుతారని సమాచారం.

## జేఈఈ అడ్వాన్స్‌లో భాష్యం ప్రభంజనం

కడప ఎడ్యుకేషన్, జూన్ 24, ప్రభాతవార్త:



జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో అద్భుతమైన ఫలితాలు సాధించిన సందర్భం గా స్థానిక ఐటీఐ సర్కిల్‌లో ఉన్న భాష్యం స్కూలు విజయోత్సవ ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా పాఠశాల జోనల్ ఇన్‌ఛార్జి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జేఈఈ అడ్వాన్స్‌డ్-2023 ఫలితాల్లో భాష్యం ఓపెన్ క్యాటగిరి విద్యార్థులు 5వ, 10వ ర్యాంకులు సాధించారన్నారు. ఈ ఘనత కేవలం ఒకే బ్రాంచికి చెందిన విద్యార్థులు సాధించడం గర్వకారణమన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడం కేవలం భాష్యం విద్యార్థులకు మాత్రమే సొంతమని తెలిపారు. అలాగే సరైన ప్రణాళిక మరియు విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించడం, సూచనలు, సలహాలు, తల్లిదండ్రుల సహకారంతోనే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాసులు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులను జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్‌డ్ మీద అవగాహన కలిగించి ర్యాంకులు సాధించే విధంగా విద్యార్థులలో పోటీ తత్వాన్ని నింపి, విద్యార్థులను మానసికంగా తయారు చేయడంమే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గిడుగు రుద్రరాజు, మయప్పన్, తులసిరెడ్డిని సన్మానించిన సలావుద్దీన్

కడప వైద్యవిభాగం, జూన్ 24, ప్రభాతవార్త:



కడప నగరంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏపీ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్య క్షుడు గిడుగు రుద్రరాజు, ఏపీ కాంగ్రెస్ కమిటీ ఇన్‌ఛార్జి మయప్పన్, ఏపీ సీసీ మీడియా సెల్ ఛైర్మన్ డా.ఎన్. తులసిరెడ్డిను ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, ఏపీ కాంగ్రెస్ కమిటీ ఇన్‌ఛార్జి మయప్పన్ అలాగే తులసిరెడ్డిలు సలావుద్దీన్ చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నజీర్ అహ్మద్, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## బృందా వృద్ధాశ్రమానికి నిత్యావసర వస్తువులు పంపిణీ

### – ఆర్‌కె హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు అభినందనీయం

కడప వైద్యవిభాగం, జూన్ 24, ప్రభాతవార్త:



కడప జిల్లా సి.కె.దిన్నె మండలం ఆజాద్‌నగర్‌లో గల బృందా స్ఫూర్తి వృద్ధాశ్రమానికి ఆర్‌కే హెల్పింగ్‌హ్యాండ్స్ కువైట్ వారి సహకారంతో మీ కోసం సేవా సంస్థ ఆధ్వర్యంలో రూ.20వేలు విలువ చేసే నిత్యావసర వస్తువులు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జన వికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు డా.తాహిర్ మాటాడుతూ ఆర్‌కే హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ వారు తమ జీవనోపాధి కోసం కువైట్ ఇతర దేశాలకు వెళ్లి జీవనం సాగిస్తున్నారని వారు తమ కొచ్చే జీతంలో తమ మాతృభూమికి ఏదైనా చేయాలనే ఉద్దేశంతో సభ్యులందరూ ప్రతి నెలా తమ జీతంలో కొంత సొమ్ము పోగు చేసుకొని నిరాశ్రయులకు, అభాగ్యులను ఆదుకోవాలనే ఉద్దేశంతో ఇలా రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని ఆశ్రమాలకు నెల నెలా కొంత మొత్తంలో నిత్యావసర వస్తువులు, ఆశ్రమానికి కావాల్సి న ఇతర ఏదైనా వస్తువులు తీసుకోవడం కోసం సహాయం చేస్తున్నారని వారి కుటుంబ సభ్యులు అందరూ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌బీడీ ఫైనాన్షియల్ సర్వీసెస్ కడప బ్రాంచ్ మేనేజర్ గౌస్ బాషా, మీ కోసం సేవా సంస్థ అధ్యక్షుడు విష్ణువర్ధన్, అమ్మ సేవా సమితి శివశం కర్, బాసట సేవా సంస్థ ఈశ్వరయ్య, ఆశ్రమ నిర్వాహకులు బాల సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి సంక్షేమం కోసమే జగనన్న సురక్ష

### – డీఎల్‌డీవో లక్ష్మీపతి

తంబళ్లపల్లె, జూన్ 24, ప్రభాతవార్త:



రాష్ట్ర సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం జగనన్న సురక్ష పథకం రూపొందించినట్లు డీఎల్‌డీవో లక్ష్మీపతి తెలిపారు. శని వారం జగనన్న సురక్ష పథకం సర్వేలో భాగంగా మండలంలోని కోటకొండ పంచాయతీలో ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలు, రైతులు, యువత, విద్యార్థుల సమస్యలు గుర్తించి అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంబంధించిన పలు రకాల సర్టిఫికెట్లు, సామాజిక సమస్యలు గుర్తించడానికి జులై 1వ తేదీ నుంచి సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష శిబిరానికి ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ జగనన్న సురక్ష శిబిరంలో ప్రజలు తమకు సంబంధించిన ఎలాంటి సమస్యలైనా అధికారుల దృష్టికి తెస్తే సంబంధిత అధికారి అక్కడే ఉండి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ జగనన్న సురక్ష శిబిరానికి అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, వాలంటీర్లు హాజ రవుతారని ప్రజలు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్షేత్రస్థాయిలోనే సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో అధికారులు ఇంటింటా తిరిగి జగనన్న సురక్ష పథకంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆనంద్‌కుమార్, సర్పంచ్ అరుణ చంద్ర శేఖర్, ఎంపీటీసీ కవిత పద్మనాభరెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారథులు, ప్రజలు పాల్గొన్నారు.

## కోసువారిపల్లి డాక్టర్‌గా అనుపమ

తంబళ్లపల్లె, జూన్ 24, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్‌గా అనుపమ శనివారం బాధ్యతలు స్వీకరిం చారు. మదనపల్లి ఆసుపత్రిలో పని చేస్తు న్న అనుపమ బదిలీపై కోసువారిపల్లెకు వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మండలంలో ఆరోగ్య ఉప కేంద్రాలు వివరాలు, ప్రజలు పొందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. వైద్యసిబ్బంది వర్షాకాలం సమీపిస్తోందని పలు అంటు వ్యాధులు సోకే ప్రమాదం ఉందని వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి సకాలంలో వైద్య సేవలు అందించాలని సూచించారు. మై ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని సద్వినియోగం అయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీ హెచ్ఈవో వెంకటరమణ, వైద్యసిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది ఆమెను ఘనంగా సత్కరించి స్వాగతించారు.

## ఎంఈవో-2 వెంకటసుబ్బయ్యను కలిసిన

### పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘ నేతలు

లక్కిరెడ్డిపల్లె, జూన్ 24, ప్రభాతవార్త:



లక్కిరెడ్డిపల్లె ఎంఈవో-2గా బాధ్యతలు చేపట్టిన వెంకట సుబ్బయ్యను శనివారం పీఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శి సూర్యుడు నాయక్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బండపల్లి శ్రీనివాసులు, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు హెచ్.శ్రీనివాసులు, సభ్యులు కృష్ణమూర్తి నాయక్, వెంకటరమణ, రవికుమార్, జనార్ధన్, ఆంజనేయులు, మల్లికార్జున, అహ్మద్, వెంకటేశ్వర్లు, చలపతి నాయుడు, కె.వి.సుబ్బరాయుడు, ఇందిరా, హరినాథ, వెంకటరమణ, సురేంద్ర యాదవ్, చంద్రశేఖర్, రెడ్డయ్య, లక్ష్మిశెట్టిలు ఎంఈవోలు చక్రే నాయక్, వెంకట సుబ్బయ్యను దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వవారు మాట్లాడుతూ పాఠశాలలు విద్యాభివృద్ధిలో నడిపించే ఉపాధ్యాయులు క్రమశిక్షణతో మెలిగి విద్యార్థులకు మంచి విలువలతో కూడిన విద్యను అందించాలని కోరారు.

## బ్రహ్మసాగర్ నీటిని కడపకు తరలించే జీవోను ఉపసంహరించుకోవాలి

**- టీడీపీ నాయకులు రామచంద్రారెడ్డి, వెంగల్ రెడ్డి**


మాట్లాడుతున్న టీడీపీ నాయకులు రామచంద్రారెడ్డి, వెంగల్ రెడ్డి.

**బద్వేలు, జూన్ 24 ప్రభాతవార్త :** బ్రహ్మసాగర్ నీటిని కడప పారిశ్రామిక అవసరాలకు తరలించే జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలుగుదేశం సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షులు వెంగల్ రెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి సోమశిల వెనుక జలాల నుండి కడప అవసరాలకు ప్రారంభించి కొంత వరకు పూర్తి చేసి దాని నుండే నీటిని తెచ్చుకోవాలని, అలా కాకుండా తండ్రి తెచ్చిన జీవోను కాదని కుమారుడు ముఖ్యమంత్రి మరో జీవో ద్వారా బ్రహ్మంసాగర్ నీటిని వాడుకోవడం అన్యాయం అన్నారు. బద్వేలు, మైదుకూరు నియోజకవర్గాలకు మాత్రమే బ్రహ్మంసాగర్ నీటిని వాడాలని, దీనికి తోడు ఆర్టీపీపీకి కూడా నీటిని తరలిస్తున్నారని, 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న మైలవరం జలాశయం ద్వారా కాకుండా 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్రహ్మంసాగర్ నీటిని ఇచ్చి మోసం చేశారన్నారు. మళ్ళీ బద్వేలు రైతులు దీనిని రద్దు చేయాలని అనేక దఫాలుగా పోరాడినా ఫలితం లేకుండా పోయిందని, ఇప్పుడు కొత్త జీవో ద్వారా రైతులు పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సోమశిల వెనుక జలాలు బద్వేలు ప్రాంతానికి ఇవ్వడం ద్వారా బద్వేలు, గోపవరం, అట్లూరు మండలాలకు లిఫ్ట్ ఇరిగేషన్ జీవో ఇచ్చి ప్రస్తుత ప్రభుత్వం దానిని రద్దు చేసిందన్నారు. కుందూ మీద నిర్మిస్తున్నామన్న ముఖ్యమంత్రి వాగ్దానం ఇంత వరకూ నెరవేరలేదన్నారు. ఇందులో కొంత నీటిని సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమకు ఎల్ఎస్పి ద్వారా వాడుకునేందుకు పైప్‌లైన్ నిర్మించారన్నారు. 1.75 ఎకరాలకు నీరు ఇవ్వాలన్న లక్ష్యంతో ప్రారంభించిన ప్రాజెక్టు 50 ఎకరాలు ఎడమ కాలువ ద్వారా, 5 ఎకరాలు కుడి కాలువ ద్వారా మాత్రమే నీరు అందుతుందన్నారు. మిగతా భూమి కాలువలు సరిగ్గా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చాలా ప్రాంతాలకు నీరు ఇవ్వవలసి ఉందని, బద్వేలు రైతాంగం ఆగ్రహాన్ని చవిచూడక ముందే వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన జీవోను రద్దు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేలు రూరల్ అధ్యక్షులు రవి కుమార్ రెడ్డి, అట్లూరు మండల పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మిత్తికాయల రమణ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవారికి విశేష పూజలు


డీలర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు నారాయణ దంపతులను ఆశీర్వదిస్తున్న పూజారి

**బద్వేలు అర్బన్, జూన్ 24 ప్రభాతవార్త :** ఆషాఢ మాసం పురస్కరించుకొని పట్టణంలోని సిద్దవటం రోడ్‌లో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ అర్చకులు వీరేశాచార్యులు మంత్రోచ్ఛరణల మధ్య స్వామివారికి తెల్లవారుజామునే ప్రత్యేక అభిషేకంతో పాటు వివిధ రకాల ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రత్యేక అభిషేకం ఉభయదాతలుగా పబ్బతి చక్రపాణి, సతీమణి శ్రీదేవి, కొణతాలపల్లె శ్రీనివాసులు, సతీమణి వెంకటలక్ష్మీ, మదళ్ళపల్లె రవి కుమార్, సతీమణి సువర్ణ కుమారి, సిరిగిరి ఆదినారాయణ, సతీమణి సౌజన్య, నలదేశి రవీంద్ర యాదవ్, సతీమణి కీర్తన కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

**శ్రీవారిని దర్శించుకున్న డీలర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు:** శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామిని శనివారం బద్వేలు రేషన్ డీలర్స్ అసోషియేషన్ అధ్యక్షులు బాసికాల నారాయణ, సతీమణి భాగ్యలక్ష్మి వివాహ వార్షికోత్సవం సందర్భంగా శ్రీవారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ నిర్వాహకులు, కమిటీ సభ్యులు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం శాలువాతో సత్కరించి స్వామి వారి ప్రసాదాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ మాడపూరు వెంకట రమణ మరియు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కమలమ్మ.

**బద్వేలు అర్బన్, జూన్ 24 ప్రభాతవార్త :** రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పరిపాలనలోనే సాధ్యమని ఏపి సిసి మీడియా ఛైర్మెన్ డా॥ తులసిరెడ్డి, ఏపిసిసి కోఆర్డినేషన్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కమలమ్మ అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వారు మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాబోవు ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. వైఎస్సార్ సీపీ గత 4 సంవత్సరాల పరిపాలనలో ఎక్కడ కూడా అభివృద్ధి జరిగిన దాఖలాలు లేవని, రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. అనంతరం పలువురు సమన్వయ కమిటీ సభ్యులతో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్ర రాజు, ఏపిసిసి కార్యదర్శి మేయప్పన్, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతం, ఏపిసిసి ఎస్సీ విభాగం రాష్ట్ర ఛైర్మెన్ సాకే శంకర్, ఏపిసిసి మైనారిటీ విభాగం రాష్ట్ర ఛైర్మెన్ దాదా, గాంధీ, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు రామారావు, నంద్యాల జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ, జిల్లాలోని సమన్వయ కమిటీ సభ్యులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ నాయకులు పుర వీధులలో పార్టీ ర్యాలీ చేపట్టడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ఏపిపిసిసి సెక్రటరి ఇమామ్ సాహెబ్ (బాబు), పిసిసి ఉపాధ్యక్షులు జె.ప్రభాకర్‌తో పాటు పలువురు తెలిపారు.

## బాలికల శాతం పెంచుదాం-బాలికలను రక్షిద్దాం

**- డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి**



**బద్వేలు అర్బన్, జూన్ 24 ప్రభాతవార్త :** బాలికల శాతాన్ని పెంచుతూ బాలికలను రక్షించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాస రెడ్డి మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలికల నిష్పత్తి తగ్గకుండా పిసిఎ ఎన్‌డిటి చట్టమును పగడ్బందీగా అమలుచేయాలని, మగ, ఆడ లింగ నిర్ధారణ జరగకుండా ప్రైవేట్ హాస్పిటల్ మరియు ప్రభుత్వ ఆసుపత్రులపై నిఘా ఉంచాలని, ప్రతి ప్రైవేట్ హాస్పిటల్‌లో తప్పకుండా రిజిస్ట్రేషన్ జరగాలని ఆదేశాలు ఇవ్వడమైనది. ప్రైవేట్ మరియు ఆసుపత్రిలో జరుగు గర్భస్రావాలను ఆడిట్ చేయవలసినదిగా ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్త్రీ వ్యాధి వైద్య నిపుణులు డా॥ రామలక్ష్మ మరియు రేడియాలజిస్ట్ డా॥ రామకృష్ణారెడ్డి, శిశు సంక్షేమ అభివృద్ధి అధికారి శ్రీదేవి, హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శుభలక్ష్మమ్మ, హెల్త్ సిబ్బంది జనార్ధన్, హెల్త్ ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, ఎన్జీవోస్ మునెయ్య, మధు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 26న జరిగే ధర్నాను విజయవంతం చేయండి

**పెండ్లిమర్రి, జూన్ 24, ప్రభాతవార్త:** పెండ్లిమర్రి మండల కేంద్రంలో ఉన్న జూనియర్ కాలేజీకి ఎదురుగా బ్రాందీ షాపును ఏర్పాటు చేసినందుకు నిరసనగా ఏపీ బహుజన సంక్షేమ సంఘం సోమవారం నిర్వహిస్తున్న ధర్నాను విజయవంతం చేయాలని మండల కన్వీనర్ ఫిలిప్ పిలుపునిచ్చారు. ఈనెల 26న ఉదయం 10 గంటలకు ధర్నా కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బాల ఓబయ్య మహిళా అధ్యక్షురాలు విజయ, జిల్లా అధ్యక్షులు పాల్గొంటారని తెలిపారు.

## రాష్ట్రంలోని బ్రహ్మంగారి ఆలయాలకు దూప నైవేద్యం కింద జీవో అమలు


కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రమణ్యం

**బ్రహ్మంగారి మఠం, జూన్ 24 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర బీసి సంక్షేమ శాఖ మంత్రి చెన్నుబోయిన వేణుగోపాల కృష్ణ మరియు అధికారులను మైదుకూరు శాసన సభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి సహకారంతో రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కార్పోరేషన్ ఛైర్మెన్ తోలేటి శ్రీకాంత్ చొరవతో రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ గొడ్లవీటి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవాలయాలకు దూప నైవేద్యం క్రింద పథకం అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరగా ఆయన వెంటనే స్పందించి ప్రత్యేక జీవో ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ గొడ్లవీటి సుబ్రమణ్యం మాట్లాడుతూ రాష్ట్రంలోని 26 జిల్లాలలో ఉన్నటువంటి శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయానికి దూప నైవేద్యం కింద 5 వేల రూపాయలు అందించే పథకం జీవో నెంబర్ 665 ను అనుసరించి రాష్ట్ర ఎండోమెంట్ కార్యాలయంలో కమీషనర్ ఎస్.సత్యనారాయణను అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, కార్యకర్తలు తమను గుర్తించి తమకు ప్రత్యేక జీవో ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని, అలాగే 2024 సార్వత్రిక ఎన్నికల్లో అఖండ మెజారిటీతో కొత్త ప్రభుత్వంలోకి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి రావాలని విశ్వ బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ గొడ్లవీటి సుబ్రమణ్యం, విశ్వ బ్రాహ్మణ నాయకులు, సంఘాల ప్రతినిధులు కోరారు.

## ఇక ఆసుపత్రుల అభివృద్ధి..

**- వైకాపా నేత డా.శివనాయక్..**




**కడప కార్పొరేషన్, జూన్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నాడు-నేడు కింద ప్రభుత్వం ఆసుపత్రులను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వైకాపా జిల్లా వైద్య విభాగం అధ్యక్షులు డా.శివానాయక్ తెలిపారు. విలేజ్ క్లినిక్‌ల ద్వారా వైద్యబృందం ప్రతి ఇంటికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వమిస్తారని చెప్పారు. శనివారం కడప వైకాపా కార్యాలయంలో అభివృద్ధి పదంలో ఏపీ, జగనన్న సురక్ష పైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డా.శివానాయక్ మాట్లాడుతూ రాష్ట్ర విభాగాల అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, జిల్లా అధ్యక్షులు, నగర మేయర్ సురేష్‌బాబు ఆదేశాల మేరకు ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చాక అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. డా.వారణాసి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయానికి పెద్దపీట వేస్తోందన్నారు. వైసీపీ వైద్యవిభాగం నగర అధ్యక్షులు డా.సతీష్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ వైద్యవిభాగంలో కడప నగర కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పవన్‌కుమార్‌రెడ్డి, సుదర్శన్, మస్తాన్, గోపినాథ్, పెంచలయ్య, గోవర్ధన్, రమేష్‌నాయక్, మహిళా నాయకురాలు సింధు, సావిత్రి పాల్గొన్నారు.

## ఆరోగ్యమాత పుణ్యక్షేత్ర డైరెక్టర్‌గా పాదర్ ఎండీ ప్రసాదరావు



**కడప వైద్యవిభాగం, జూన్ 24, ప్రభాతవార్త:** ఆరోగ్య మాత పుణ్యక్షేత్రానికి నూతన డైరెక్టర్‌గా ఫాదర్ ఎండీ ప్రసాదరావు నియమితులయ్యారు. దేవుడు ఆజ్ఞాపించిన స్థలానికి వెళ్లి సువార్త చేయడమే నా కర్తవ్యమని ఫాదర్ ఎండీ ప్రసాదరావు అన్నారు. ఆరోగ్యమాత మరియు తల్లి విశ్వాసులను మరింత ఆధ్యాత్మిక పదంలో ముందుకు నడిపించుటకు, ఆరోగ్యమాత చర్చిని మరింత అభివృద్ధి పరచుటకు కడప అపోస్తులిక పాలనాధికారి కథోలిక పీఠాధిపతులు బిషప్ గాలి బాలి ఆదేశాల మేరకు నన్ను ఈ ప్రాంతానికి నియమించారని, ఇందులో అందరిని సమానత్వంతో ఆధ్యాత్మిక అభివృద్ధి పదంలో ముందుకు నడిపిస్తానన్నారు. గత 32 సంవత్సరాలుగా గురుత్వ జీవితంలో ఉంటూ రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో దేవుని సువార్త వ్యాప్తి చేస్తూ దేవుడు నిర్దేశించిన ప్రాంతానికి వచ్చానని గతంలో పని చేసిన సదుం ఆశ్రమం కంటే మిన్నగా ఆరోగ్యమాతలో మరియ తల్లి సేవలు విస్తృతం చేస్తానని దీనికి కమిటీ పెద్దలు, అమ్మగార్లు కథోలిక విశ్వాసులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని ఆయన తెలిపారు. వచ్చే నెలలో జరిగే అరులయ్య వర్ధంతిని మేత్రాసన స్థాయిలో ఇప్పుడు ఆయనను అందరికి తెలిసేలా కార్యక్రమాలు నిర్వమిస్తామని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులైన అందరికీ అందేలా చూడండి

**- ఏపీ టూరిజం డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డి**



**ఓబులవారిపల్లె, జూన్ 24, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందుతున్నాయా లేదా అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని ఏపీ టూరిజం డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్నంపల్లి గ్రామంలో సర్పంచ్ సమ్మెట ధనమ్మ అధ్యక్షతన ఎండీవో విజయారావు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఇంటింటి కార్యక్రమం నిర్వహిస్తూ ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా వాటిపైన అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరికి అర్హులైన వారికి అందేలా వాలంటీర్లు గ్రామ సచివాలయాల సిబ్బంది పర్యటించి చూడాలన్నారు. సచివాలయ అధికారుల తప్పిదం వల్ల కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయని ఇకపై అలాంటి సమస్యలు లేకుండా వాలంటీర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జరుగు నారాయణరెడ్డి, డీఎల్‌పీఓ, నాయకులు సుకుమార్, పంచాయతీ కార్యాలయ సిబ్బంది, వాలంటీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల ముంగిటకే వైద్యం జగన్ లక్ష్యం

## ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



**రాయచోటి, జూన్ 24ప్రభాతవార్త:** ప్రజల ముంగిటకే వైద్యం అందించడం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. రాయచోటి మండలం శిబ్యాల గ్రామ పంచాయతీ కేంద్రంనందు డాక్టర్ వైఎస్సార్ విలేజ్ హెల్త్‌క్లీనిక్ నూతన భవనాన్ని శనివారం రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. డాక్టర్ వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి, స్థానిక నాయకులకు, సౌకర్యవంతంగా భవనాన్ని నిర్మించిన ఇంజనీరింగ్ అధికారులకు, కాంట్రాక్టర్‌కు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిణిలు డాక్టర్ డి. శారద, డాక్టర్ దివ్యవాణి, ఎంపిహెచ్ఈవో ఎం. వేణుగోపాల్‌రెడ్డి, మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మేల్), యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి, శిబ్యాల డాక్టర్ వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్ ఎం.ఎల్.హెచ్. పి. శిరీషా, గ్రామ సచివాలయ ఎఎన్ఎం అంజనమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెనగలూరులో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి**



**రైల్వేకోడూరు రూరల్, జూన్ 24 ప్రభాతవార్త:** రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పెనగలూరు జడ్‌పి హైస్కూల్లో ముక్కా రూపానందరెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత కంటివైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైసిపి సీనియర్ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త ముక్కా రూపానందరెడ్డి అన్నారు. శనివారం రైల్వేకోడూరు పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన దాదాపు వందలాది మందికి కంటిచూపులేనివారికి ఉచితంగా కంటిచూపును ఏర్పాటు చేసేందుకు తమ సంస్థ నిరంతరం శ్రమిస్తున్నదని ముఖ్యంగా నిరుపేదలను దృష్టిలో ఉంచుకుని కంటివైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ప్రజాసేవలో తమ ఫౌండేషన్ నిరంతరంగా శ్రమిస్తున్నదని అన్నారు. ముఖ్యంగా మానవసేవే మాదవసేవే అన్న నినాదంతో ముందుకు సాగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## తొలగించిన హెచ్చరిక బోర్డు

**పత్తాలేని రెవెన్యూ అధికారులు..!**


సూచికబోర్డును ఏర్పాటు చేసిన రెవెన్యూ సిబ్బంది

**నందలూరు, జూన్ 24 ప్రభాతవార్త:** నందలూరు మండలంలోని రాజంపేట - కడప హైవే రహదారి పైన గతవారం 'వార్త' పత్రికలో ప్రచురించిన సర్వేనంబరు 586/3లో ఉన్న 6 సెంట్ల స్థలంపై రాజకీయ నేతల కన్ను పడిందని రాసిన వార్తకు స్పందించి రెవెన్యూ సిబ్బంది మరుసటి రోజు అక్కడ ప్రభుత్వ స్థలమని బోర్డును ఏర్పాటు చేశారు. అనంతరం అక్కడి నుంచి ఆ బోర్డు మాయమైంది. దీనిపై రెవెన్యూ అధికారులు స్పందించకపవడం చూస్తుంటే రాజకీయ నాయకుల ఒత్తిడి ఎంతమేరకు ఉందో అర్థమవుతోంది. బోర్డు తొలగించి 2 రోజులు అవుతున్నా ఇప్పటివరకు వారు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం మండల ప్రజల్లో ఆలోచనలు రేకెత్తిస్తున్నాయి. అధికారుల అండదండలు ఉంటే తప్ప ఇంతటి సాహసం చేసేందుకు ఎవరు ముందుకు రారు. వేచి చూడాలి ప్రభుత్వం స్థలం ఎవరు స్వాధీనం పరుచుకుంటారో లేక కబ్జాదారుల హస్తంలో పెడతారోనని స్థానికులు అంటున్నారు.

## కస్తూర్బా పాఠశాలలో ప్రమాదాల వెనుక ఉద్యోగుల హస్తం


విలేకరులతో మాట్లాడుతున్న టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్

**రాజంపేట అర్బన్, జూన్ 24 ప్రభాతవార్త:** పెనగలూరు కస్తూర్బా బాలికల పాఠశాలను రాజకీయాలకు నిలయంగా మారి ఉద్యోగులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని టిఎన్ఎస్ఎఫ్ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ విమర్శించారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ పెనగలూరు కెజిబివిలో అగ్ని ప్రమాదం జరగడం వెనుక ఇద్దరు ఉద్యోగుల ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. దీనిపై జిల్లా అధికారులు విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఓ ఉపాధ్యాయుడు ఆదిపత్యం కోసం ఉపాధ్యాయుల మధ్య గొడవలు సృష్టిస్తున్నారని సమాచారం ఉందన్నారు. వీరివెనుక ఓ ఉపాధ్యాయ సంఘం ఉందన్నారు. విద్యా సంస్థల్లో ఇలాంటి ఆదిపత్యపోరు విద్యార్థుల చదువుపై పడుతుందన్నారు. దీనిపై అధికారులు సమగ్ర విచారణ జరిపించి బాద్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జి.శ్రీనివాసులు, వంశీకృష్ణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సొంత జిల్లాలోనే అరాచకాలు

**టిడిపి నేత గంటా నరహరి ధ్వజం**

**రాజంపేట అర్బన్, జూన్ 24 ప్రభాతవార్త:** సాక్షాత్తు సిఎం సొంత జిల్లాలోనే శాంతిభద్రతలు దారుణంగా మారాయని, సొంతపార్టీ కార్యకర్తలే హత్య చేయడం ఇందుకు నిదర్శనమని తెలుగుదేశంపార్టీ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ నేత గంటా నరహరి ఒకప్రకటనలో విమర్శించారు. శనివారం ఆయన శ్రీవారిని దర్శించుకున్నారు. వచ్చే ఎన్నికల్లో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని స్వామిని మొక్కినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో రోజు రోజుకు శాంతిభద్రతల పరిస్థితి దారుణంగా మారాయన్నారు. కడపలో పట్టపగలే వైసిపి కార్యకర్త హత్యకు గురయ్యాడన్నారు. సొంతపార్టీ వారినే కాపాడలేని ముఖ్యమంత్రి ప్రజలను ఏ విధంగా కాపాడుతారని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ విజయం సాధించడం ఖాయమని పేర్కొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు పంపిణీ



**రాజంపేట అర్బన్, జూన్ 24 ప్రభాతవార్త:** రాజంపేట పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులకు శనివారం ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రిన్సిపల్ కె.జయలక్ష్మి అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలను చక్కగా చదివి మంచి జ్ఞానాన్ని పొందాలని కోరారు. కళాశాల తెరిచిన వెంటనే పుస్తకాలు అందజేశామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంటర్‌లో విద్యార్థులకు బోధించేందుకు ప్రత్యేకంగా అధ్యాపకులను నియమించినట్లు పేర్కొన్నారు. ఎంపిసి, సిఇసి గ్రూపుల్లో అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. ఈ సమావేశంలో కమిటి ఛైర్మన్ కరీం, ముజఫర్, అధ్యాపకులు సుబ్రమణ్యం, ప్రసన్నలక్ష్మి, శ్రీనివాసులు, నరేష్, పిడి తులసి తదితరులు పాల్గొన్నారు.

## ఆలీని కలిసిన వైకాపా మైనార్టీ నేతలు



**రాజంపేట అర్బన్, జూన్ 24 ప్రభాతవార్త:** రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారుడు, సినీనటుడు ఆలీని రాజంపేట మైనార్టీ నేతలు శని వారం పెనగలూరు ప్రభుత్వ హైస్కూల్ వసతిగృహం పరిశీలించేందుకు వచ్చిన ఆలీని ఎపిఆర్‌డిసి డైరెక్టర్ గండికోట గుల్జార్‌బాషా, వైకాపా నేతలు ఇక్బాల్, జి.ఇనయతుల్లా, ముజఫర్‌అహ్మద్, కరీం తదితరులు కలిశారు.

## డివిజన్ పరిశుభ్రత ముఖ్యం..



**కడప కార్పొరేషన్, జూన్ 24, ప్రభాతవార్త:** డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల కోసం పాటు పడుతున్నట్లు వైకాపా కార్పొరేటర్ షఫీ పేర్కొన్నారు. నేను నా డివిజన్ ప్రజలు కార్యక్రమంలో భాగంగా శనివారం కడప నగరంలో తన డివిజన్‌లో కార్పొరేటర్ షఫీ పలు ప్రాంతాల్లో పర్యటించారు. స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నీరు సక్రమంగా సరఫరా అవుతోందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య కార్మికులతో ముచ్చటించారు. కాలువలలో మురికినీరు సక్రమంగా ప్రవహించేలా పూడిక తొలగించాలని కోరారు. రోడ్లపైన, వీధుల్లో చెత్తకుప్పలు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు తరలించాలని కోరారు.

## కేఓఆర్ఎమ్ ఇంజనీరింగ్ కాలేజీలో డిప్లొమా కోర్సులు



**కడప, జూన్ 24 ప్రభాతవార్త :** కడప నగరంలోని కందుల ఓబుల్ రెడ్డి మెమోరియల్ ఇంజనీరింగ్ కళాశాలకు ఈ సంవత్సరం నుండి డిప్లొమా కోర్సులు నడిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది అని కళాశాల సెక్రెటరీ లిఖిత రెడ్డి తెలిపారు. కంప్యూటర్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, సివిల్, ఎలక్ట్రికల్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మెషీన్ లెర్నింగ్ బ్రాంచులకు అనుమతి లభించింది. పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు డిప్లొమాలో చేరడం ఒక మంచి అవకాశమని, తమ కాలేజ్ 2007లో స్థాపితం అయిందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. గిరిధర్ ను ఇతర విభాగాల హెచ్‌ఓడీలను ఆమె అభినందించారు

## రక్తసారధులు.. ప్రాణవారధులు


సర్టిఫికెట్ అందిస్తున్న ఛైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి

**వేంపల్లె, జూన్ 24, ప్రభాతవార్త :** రక్తసారధులు.. ప్రాణవారధులని రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ సి.విజయ ప్రతాప్‌రెడ్డి, కడప నగర మేయర్ సురేష్ బాబులు పేర్కొన్నారు. శనివారం కడపలోని అపూర్వ కల్యాణ మండలపంలో కడప ఖూన్‌కారిస్తా ఆధ్వర్యంలో రక్తదాన సేవకులను సన్మానించారు. ఈ సందర్భంగా మానవతా సంస్థ సభ్యులైన ఎస్డీ సమీర్, షేక్ మదార్‌షావలి, షేక్‌నాయబ్, షేక్ రాహుల్‌ను శాలువాతో సత్కరించి, వారి చేతుల మీదుగా బ్లడ్ వారియర్ అవార్డును అందజేశారు. వీరి సేవలు అభినందనీయమని కొనియాడారు. అలాగే కరోనా కష్ట పరిస్థితుల్లో కూడా అభాగ్యుల, సామాన్య ప్రజల పట్ల విశేష సేవలందించిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ పనితీరు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రక్తదాతలు పాల్గొన్నారు.

## సస్య రక్షణ నాణ్యతతో కూడిన దిగుబడులు



**గాలివీడు, జూన్ 24ప్రభాతవార్త:** మామిడి పంటకోత తర్వాత సస్యరక్షణ చర్యలు చేపడితే నాణ్యతతో కూడిన మంచి దిగుబడులు పొందవచ్చని ఉద్యానవన శాఖ అధికారిణి టి. నాగమణి పేర్కొన్నారు. శనివారం మండలంలోని అరవీడు, గోరాన్ చెరువు గ్రామాల్లో మామిడి పంటలో కాయల కోత తర్వాత ఆచరించవలసిన సస్య రక్షణ, సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడతూ మామిడి కాయల కోత తర్వాత 15 నుండి 20 రోజులు చెట్లకు విశ్రాంతినిచ్చిన తరా వ్తత కొమ్మ కత్తి రింపులు చేపట్టాలన్నారు. అనంతరం లీటర్ నీటిలో 3 గ్రాముల కాఫర్ ఆక్సి క్లోరైడ్ కలిపి పిచికారి చేయాలని తెలిపారు. వివిధ దశల్లో చెట్టు ఎదుగుదలకు అవసరమైన ఎరువులను ఏ విధంగా పిచికారీ చేయాలన్న అంశాలను క్షుణ్ణంగా వివరించారు. ప్రతి మామిడి రైతు డ్రిప్ పద్ధతిని పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అర్బికె సిబ్బంది వై. బాబు, బి. మల్లు నాయక్, బి. రెడ్డి మల్లిక, తిరుమల రాజు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు రైతులు పాల్గొన్నారు.

## నూతన బస్సుషెల్టర్ కోసం


పుల్లంపేటలో పడిపోయిన బస్సు షెల్టర్‌ను పరిశీలిస్తున్న ఎంపిపి బాబుల్‌రెడ్డి

**పుల్లంపేట, జూన్ 24 ప్రభాతవార్త:** పుల్లంపేట మండల కేంద్రంలో ఆర్‌టిసి ఆధ్వర్యంలో ఉన్న బస్సు షెల్టర్ పూర్తిగా శిథిలమైపోవడంతో దాని స్థానంలో కొత్తగా నిర్మాణం చేపట్టడానికి పుల్లంపేట ఎంపిపి బాబుల్‌రెడ్డి శనివారం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. దాదాపు 40 సంవత్సరాల క్రితం అక్కడ ఎస్‌బివిడిసభ వారు స్థలాన్ని విరాళంగా ఇవ్వడంతో ఆర్‌టిసివారు బస్సు షెల్టర్‌ను నిర్మించారు. అయితే ఆ బస్సు షెల్టర్ పూర్తిగా శిథిలమైపోయి రేకులతో సహా పడిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎంపిపి అక్కడికి చేరుకుని శిథిలమైన బస్సు షెల్టర్ స్థలాన్ని పరిశీలించారు. దీని స్థానంలో కొత్త బస్సు షెల్టర్‌ను మంజూరు చేయించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అయితే కొన్ని దశాబ్దాలుగా బస్సు షెల్టర్‌లో కొంతభాగాన్ని బాడుగకు ఇచ్చి సొమ్ము చేసుకున్న ఆర్‌టిసివారు దీనిని పునర్నిర్మాణం కోసం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం విశేషం. ఈ పరిస్థితుల్లో మండల పరిషత్ అధ్యక్షులు బాబుల్‌రెడ్డి ముందుకు వచ్చి శిథిలమైన షెల్టర్ స్థానంలో కొత్తగా బస్సు షెల్టర్ నిర్మాణం చేపట్టడం జరుగుతందని చెప్పడం హర్షించదగ్గ విషయం. ఈ కార్యక్రమంలో బాబుల్‌రెడ్డి వెంట సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి, మడగలం శ్రీనివాసులు, సామా రాంబాబు, సచివాలయ కార్యదర్శి పెంచలయ్య, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 27న ఆత్మీయ మాలల సమావేశాన్ని విజవంతం చేయండి

**పంతగాని నరసింహప్రసాద్**



**రైల్వేకోడూరు రూరల్, జూన్ 24 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో ఈనెల 27న విజయవాడలో రాష్ట్ర అధ్యక్షులు పింజారపు అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో మాలల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్ అన్నారు. శనివారం కోడూరు పట్టణంలోని తన కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన ఐదు మండలాలకు చెందిన మాలల ఆత్మీయత సమావేశానికి హాజరు కావాలని పంతగాని పిలుపు ఇవ్వడంతో ఆయన కార్యాలయానికి దాదాపు 300 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా పంతగాని నరసింహప్రసాద్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వల్ల దళిత సామాజిక వర్గమైన మాలలు అబివృద్ధికి నోచుకోలేదని ఇదే సమావేశాన్ని రాష్ట్ర రాజధాని తాడేపల్లె నందు మాలల ఆత్మీయ సమావేశానికి 5 మండలాల నుంచి 7 వేల మందికి పైగా మాల సామాజిక వర్గానికి చెందిన ముఖ్యులను తరలించనున్నట్లు ఆయన తెలిపారు. దాదాపు ప్రతి మండలానికి ఒక బస్సు చొప్పున 5 మండలాలకు 5 బస్సులను, ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి మాల సామాజిక వర్గానికి చెందిన యువత, సీనియర్ మాల నాయకులను తాడేపల్లెగూడెంకు తరలిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాలకు చెందిన ముఖ్యులు మాలమహానాడు ఐక్యవేదిక కన్వీనర్ వై.వెంకటేశ్వరమ్మ, మందపాటి శంకరయ్య, చౌడవరం సుబ్బనరసయ్య, గుంజపల్లి జయరాజ్, కూని చంద్రయ్య, చంద్రం, హరితో పాటు ఐదు మండలాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## మోడల్‌స్కూల్లో ఈనెల 30న ప్రవేశ పరీక్ష

**పుల్లంపేట, జూన్ 24 ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లాలోని ఎపి మోడల్‌స్కూల్ పుల్లంపేటలో ఖాళీగా ఉన్న 7, 8, 9 తరగతుల్లో చేరాలంటే ఈనెల 30న రాతపరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా సమాచారం ఏదైనా కావాలంటే మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌ను సంప్రదించాలని, పేర్ల నమోదు చేసుకుని పరీక్షకు హాజరు కావాలని ఆయన కోరారు. విద్యార్థుల ఎంపిక మెరిట్, రోస్టర్ ప్రకారం జరుగుతుందని ఆయన వివరించారు.